


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 27-07-2025 | సంపుటి - 24 | సంచిక - 82 | రూ : 4 | పేజీలు:


భద్రాచలం వద్ద 32 అడుగులు దాటిన

## గోదావరి నీటిమట్టం

- ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో క్రమంగా పెరుగుతున్న నీటిమట్టం
- నీటి మట్టం పెరగడంతో స్నాన ఘట్టాల వద్ద వరద నీటిలో మునిగిన మెట్లు
- వరద ప్రవాహంతో నీటిమట్టం ఇంకా పెరుగుతుందంటున్న అధికారులు

2లో





వారికి ఈ దేశం ఎప్పటికీ

## రుణపడి ఉంటుంది..

- కార్గిల్ అమరవీరులకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాళులు
- కార్గిల్ యుద్ధం జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు
- కార్గిల్ అమరవీరులకు నివాళులర్పిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ట్వీట్
- యుద్ధంలో వారి త్యాగం, మన సాయుధ దళాల అచంచల సంకల్పానికి నిదర్శనమన్న రాజ్‌నాథ్

## భారత్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధం.. కానీ!

- పాకిస్థాన్ ఉప ప్రధాని కీలక వ్యాఖ్యలు
- చర్చల విషయంలో న్యూఢిల్లీదే తుది నిర్ణయమన్న పాకిస్థాన్
- చర్చల అంశంలో భారత్ అధికారిక స్పందన కోసం ఎదురు చూస్తున్నట్లు వెల్లడి
- గతంలోని విధివిధానాల ఆధారంగా చర్చలు ఉండాలని నిబంధనలు

2లో



## హెచ్‌సీయూ స్కాంపై చర్చకు సిద్ధమా?

రూ.10 వేల కోట్ల కుంభకోణం, రూ.1660 కోట్ల కాంట్రాక్ట్‌పై తేలుద్దాం

- సీఎం రేవంత్, ఎంపీ రమేశ్ వస్తారా?
- తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

2లో








## అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ

'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే

2లో

- ఈ సర్వేలో అత్యంత విశ్వసనీయ నేతగా మోదీకి అగ్రస్థానం
- మోదీకి దాదాపు 75 శాతం మంది మద్దతు
- ఈ జాబితాలో దక్షిణ కొరియాకు చెందిన లీ జే-మ్యుంగ్ కు రెండో స్థానం

## నదులకు భారీగా వరద నీరు.. పుకార్లను నమ్మవద్దంటూ ఏపీఎస్డీఎంఏ అలర్ట్

- ఎగువ ప్రాంతాల్లో విస్తారంగా వర్షా లు
- గోదావరి, కృష్ణా, తుంగభద్ర నదులకు వరద నీరు
- దిగువకు నీటిని విడుదల చేస్తున్న అధికారులు



నైరుతి రుతుపవనాల కారణంగా కర్ణాటక, మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి, కృష్ణా, తుంగభద్ర నదులు పరవళ్లు తొక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) అలర్ట్ జారీ చేసింది. ఎగువన కురుస్తున్న వర్షాలకు గోదావరి, కృష్ణా, తుంగభద్ర నదులకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోందని తెలిపింది. వరద ప్రవాహం ఇంకా హెచ్చరిక స్థాయిని చేరలేదని, అయినప్పటికీ దిగువకు నీటిని విడుదల చేస్తున్నందున ఆయా నదుల పరీవాహక ప్రాంతాల్లో ఉండే ప్రజలు, లోతట్టు ప్రాంతాల్లో ఉండే వారు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. సోషల్

తరువాయి 2లో



2లో

## ఈ రాత్రికి.. సింగపూర్ వెళుతున్నాం

- 5 రోజుల పాటు సీఎం చంద్రబాబు బృందం పర్యటన
- సింగపూర్ ను అత్యంత విలువైన భాగస్వామిగా పేర్కొన్న చంద్రబాబు
- బ్రాండ్ ఏపీని ప్రోత్సహించడానికి ఈ పర్యటన ఉపయోగపడుతుందని ఆశాభావం

# నదులకు భారీగా వరద నీరు... పుకార్లను నమ్మవద్దంటూ ఏపీఎస్డీఎంఏ అలర్ట్

(మొదటిపేజీ తరువాయి)

మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని స్పష్టం చేసింది. వరద నీటిలో ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం వంటివి చేయరాదని హెచ్చరించింది. కాగా, రాత్రి 7 గంటల సమయానికి భద్రాచలం వద్ద నీటి మట్టం 35.3 అడుగులకు చేరుకుంది. ధవళేశ్వరం వద్ద ఇన్ ఫ్లో 4.44 లక్షల క్యూసెక్కులు ఉండగా, ఔట్ ఫ్లో కూడా అదే స్థాయిలో 4.44 లక్షల క్యూసెక్కులుగా ఉంది. అటు, తుంగభద్ర నదిలోనూ 40 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం ఉండడంతో ప్రభావిత జిల్లాల్లోని మండల స్థాయి అధికారులను అప్రమత్తం చేశారు.

వర్ష సూచన: ఏపీలోని పలు జిల్లాలకు ఏపీఎస్డీఎంఏ వర్ష సూచన చేసింది. శ్రీకాకుళం, మన్యం, అల్లూరి, విశాఖ, విజయనగరం జిల్లాల్లో రేపు ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని, మిగతా చోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది.

# వారికి ఈ దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది..

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కార్గిల్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా ఒక సందేశాన్ని విడుదల చేశారు. దేశాన్ని రక్షించడం కోసం అత్యంత కఠినమైన పరిస్థితుల్లో అసాధారణ ధైర్యసాహసాలు, ధృఢ సంకల్పంతో పోరాడి ప్రాణాలర్పించిన వీర జవాన్లకు నివాళులర్పిస్తున్నానని ఆయన అన్నారు. కార్గిల్ యుద్ధంలో వారి త్యాగం, మన సాయుధ దళాల అచంచల సంకల్పానికి నిదర్శనమని కొనియాడారు. దేశం ఎల్లప్పుడూ వారికి రుణపడి ఉంటుందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

# హైవేపై కూలిన విమానం.. పైలట్‌తో సహా ఇద్దరు మృతి

ఇటలీలో ఘోర విమానం ప్రమాదం చోటుచేసుకుంది. ఒక చిన్న విమానం హైవేపై కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. బ్రెసికా సిటీ సమీపంలో ఈ ఘటన జరిగింది. చిన్న తరహా అల్ట్రాలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉన్నట్టుండి రోడ్డుపై కుప్పకూలింది. దీంతో విమానం కూలిన తర్వాత భారీగా మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో పైలట్ సహా ఇద్దరు మృతిచెందారు. మరో ఇద్దరు గాయపడ్డారు. బహుశా విమానం కంట్రోల్ తప్పి ఉంటుందని, ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేద్దామనుకున్న సమయంలో.. ఆ ఫ్లైట్ నోస్‌డైవ్ చేసి ఉండొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కిందకు డైవ్ చేసిన ఆ విమానం హైవేను ఢీకొట్టింది. ఫ్రేషియా ఆర్జీ అల్ట్రాలైట్ విమానాన్ని కార్బన్ ఫైబర్‌తో తయారు చేశారు. వింగ్ వెడల్పు 30 ఫీట్లు ఉంటుంది. చాలా వేగంగా ఆ విమానం రోడ్డును ఢీకొనడం సీసీటీవీ ఫుటేజీలో రికార్డయింది. విమానం పేలిన సమయంలో ఇద్దరు బైకర్లు గాయపడ్డారు.

# ఆరు నెలల్లో విజయవాడ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం: మంత్రి నారాయణ

అమరావతి: రాబోయే ఆరు నెలల్లో విజయవాడ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని రాష్ట్ర మున్సిపల్ శాఖమంత్రి నారాయణ స్పష్టం చేశారు. విజయవాడలోని కాలువలను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.500కోట్లతో ప్రారంభించిన పనులను వైకాపా ప్రభుత్వం అర్థాంతరంగా నిలిపివేసిందన్నారు. 55శాతం పనులు తెదేపా హయాంలోనే పూర్తి చేసినట్లు చెప్పారు. మిగతా పనులు ఆరు నెలల్లో పూర్తి చేసి నగర ప్రజలకు డ్రైనేజీ సమస్య నుంచి విముక్తి కల్పిస్తామన్నారు.



ఆక్రమణలు తొలగించి పేదలకు వేరే చోట ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# ఏపీ మద్యం కేసు.. నిందితుల నివాసాల్లో సిట్ సోదాలు



హైదరాబాద్: ఏపీ మద్యం కేసు నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సిట్ సోదాలు చేపట్టింది. ఈ కేసులో నిందితుడు రాజ్ కెసిరెడ్డి కార్యాలయంలో సిట్ అధికారులు సోదాలు చేస్తున్నారు. బాలాజీ గోవిందప్ప ఉండే భారతి సిమెంట్స్ కార్యాలయంలోనూ సోదాలు కొనసాగుతున్నాయి. నానక్‌రామ్‌గూడలో చాణక్యకు చెందిన టీగ్రిల్ రెస్టారంట్‌లోనూ తనిఖీలు చేపట్టారు. మద్యం కేసు నిందితులు ఎక్కడ సమావేశమయ్యారనే అంశాలపై సిట్ అధికారులు ఆరా తీస్తున్నారు. సాంకేతిక ఆధారాలు సేకరించి సోదాలు చేస్తున్నారు. మధ్యాహ్నం నుంచి సిట్ సోదాలు కొనసాగుతున్నాయి. ఏడుగురు అధికారులతో కూడిన సిట్ బృందం సోదాలు చేస్తోంది

# కూటమి ప్రభుత్వం వచ్చాకే కొత్త రోడ్ల నిర్మాణం జరుగుతోంది

* మంత్రి సవిత

వినుకొండ: పల్నాడు జిల్లా వినుకొండలో మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పర్యటించారు. రూ.10.15 కోట్లతో అభివృద్ధి చేసిన నరగాయపాలెంవెంకుపాలెం, తిమ్మాయపాలెం దొండపాడు రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ..వైకాపా హయాంలో రోడ్లు వేసింది శూన్యమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే రోడ్ల మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణం జరుగుతోందని వివరించారు. కూటమి ఏడాది పాలనలో బాగుపడ్డ రోడ్ల పరిస్థితే ఇందుకు నిదర్శనమని జీవీ ఆంజనేయులు అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రూ.861 కోట్లతో 20 వేల కి.మీపైగా రోడ్లకు మరమ్మతులు చేశామని పేర్కొన్నారు. కొత్త రోడ్ల నిర్మాణానికి రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసినందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు చెప్పారు.

# అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని నరేంద్ర మోదీ..

ప్రధాని నరేంద్ర మోదీకి మరో అరుదైన గుర్తింపు లభించింది. ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ నేతగా ఆయన నిలిచారు. 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో భారతీయులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నేతగా ప్రధాని మోదీ మొదటిస్థానంలో నిలిచారు. దాదాపు 75 శాతం మంది మద్దతుతో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా మోదీ ప్రపంచ జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఈ విషయాన్ని బీజేపీ నేత అమిత్ మాలవీయ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడిస్తూ హర్షం వ్యక్తం చేశారు. "కోట్లకు పైగా భారతీయులచే ప్రేమించబడ్డ, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిచే గౌరవించబడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరోసారి మార్నింగ్ కన్సల్ట్ గ్లోబల్ లీడర్ అప్రూవల్ ట్రాకర్‌లో అగ్రస్థానంలో నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక రేటింగ్ పొందిన, అత్యంత విశ్వసనీయ నాయకుడు. బలమైన నాయకత్వం, ప్రపంచ గౌరవం, భారత్ సురక్షితమైన చేతుల్లో ఉంది" అని ఆయన రాసుకొచ్చారు. ఇక, ఈ జాబితాలో దక్షిణ కొరియాకు చెందిన లీ జేమ్యుంగ్ 59 శాతం మంది మద్దతుతో రెండో స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలే (57 శాతం), కెనడా ప్రధాని మార్క్ కార్నీ (56 శాతం) తర్వాతి స్థానాల్లో నిలిచారు. కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44 శాతంతో ఎనిమిదో స్థానంలో ఉన్నారు.

# ఈ రాత్రికి సింగపూర్ వెళుతున్నాం: సీఎం చంద్రబాబు

ఏపీకి పెట్టుబడుల రాబట్టడమే ప్రధాన లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం నేడు సింగపూర్ వెళుతోంది. ఈ పర్యటన ఐదు రోజుల పాటు సాగనుంది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. ఈ రాత్రికి సింగపూర్ వెళుతున్నామని వెల్లడించారు. అభివృద్ధిలో తమకు అత్యంత విలువైన భాగస్వామి, శక్తిమంతమైన తెలుగు సమాజానికి నెలవుగా ఉన్న దేశం సింగపూర్ అని కొనియాడారు. "రేపు సింగపూర్ మంత్రులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, తెలుగు డయాస్పోరా సభ్యులను కలవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో సింగపూర్ ఒక కీలక భాగస్వామిగా ఉంది. ఆసియాలో అత్యంత అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా, దార్శనిక దేశంగా సింగపూర్ వర్ధిల్లుతోంది. లోతైన సహకారం దిశగా విలువైన అవకాశాలను అందిస్తుంది. మా విశ్వసనీయ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి, అంతర్జాతీయ వేదికపై బ్రాండ్ ఏపీని ప్రోత్సహించడానికి, నూతన ప్రగతిశీల విధానాలను చాటిచెప్పడానికి ఈ పర్యటన ఉపయోగపడుతుందని భావిస్తున్నాం. అంతేకాదు, సమ్మిళిత వృద్ధి దిశగా శాశ్వత సహకారాలను నెలకొల్పేందుకు ఇదొక అవకాశం" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా, సింగపూర్ పర్యటనకు సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్, ఉన్నతాధికారులు కూడా వెళుతున్నారు.

# భద్రాచలం వద్ద 32 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం

తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు భారీగా వచ్చి చేరుతుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శనివారం ఉదయం ఏడు గంటల సమయానికి గోదావరి నీటిమట్టం 32.5 అడుగులకు పైగా నమోదైంది. నీటిమట్టం పెరుగుదల కారణంగా స్నాన ఘట్టాల వద్ద మెట్లు వరద నీటిలో మునిగిపోయాయి. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహం కొనసాగితే భద్రాచలం వద్ద నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దుమ్ముగూడెం మండలం పరిధిలోని పర్ణశాల వద్ద నార చీరల ప్రదేశానికి వరద నీరు చేరడంతో పర్యాటకులను అనుమతించడం లేదు. చర్ల మండలంలోని తాలిపేరు జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. భద్రాచలం పట్టణంలోకి స్లూయిజ్‌ల ద్వారా వరద నీరు ప్రవేశించకుండా నిరోధించడానికి అధికారులు మోటార్లను ఏర్పాటు చేశారు.

# భారత్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధం... కానీ!

భారత్‌తో కలిసి పనిచేయడానికి పాకిస్థాన్ సిద్ధంగా ఉందని, చర్చల విషయంలో న్యూఢిల్లీ తుది నిర్ణయం తీసుకోవాలని ఆ దేశ ఉప ప్రధాని, విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్ పేర్కొన్నారు. చర్చల విషయంలో భారత్ అధికారిక స్పందన కోసం తాము ఎదురు చూస్తున్నామని ఆయన వెల్లడించారు. వాణిజ్యం, ఆర్థిక సహకారం, ఉగ్రవాదంపై పోరాటం వంటి ప్రతి అంశంలో భారత్‌తో కలిసి పనిచేయడానికి పాకిస్థాన్ సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.అయితే, చర్చలు అర్థవంతంగా ఉండాలని ఆయన వ్యాఖ్యానించారు. కశ్మీర్ అంశం, సరిహద్దు భద్రత, ఆర్థిక సంబంధాల్లో ఉన్న ఆందోళనలపై గతంలోని విధివిధానాల ఆధారంగానే చర్చలు జరగాలని ఆయన షరతులు విధించారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గతంలో మాట్లాడుతూ, చర్చలకు సిద్ధమని తెలిపారు. అదే సమయంలో కశ్మీర్, ఉగ్రవాదం, వాణిజ్యం, జల వివాదం సహా అన్ని సమస్యలపై ఇరు దేశాలు చర్చించాలని ఆయన షరతు విధించారు.

# హెచ్‌సీయూ స్కాంపై చర్చకు సిద్ధమా?

హైదరాబాద్, జూలై 26 : 'దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో దిక్కుమాలిన కుమ్మక్కు రాజకీయం నడుస్తున్నది..కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బావమరిదికి రూ.1137 కోట్ల అమృత్ కాంట్రాక్ట్ ఇస్తే, రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు రూ.1600 కోట్ల రోడ్డు కాంట్రాక్ట్‌ను కట్టబెట్టింది.. ఈ అక్రమ కాంట్రాక్టులే రెండు జాతీయ పార్టీల దిగజారుడు తనానికి నిదర్శనం' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి రేవంత్, సీఎం రమేశ్‌ల బాగోతం బయటపెట్టడంతో కుడితిలో పడిన ఎలుకలా ఇద్దరూ గిలగిలా కొట్టుకుంటున్నారని శనివారం ఎక్స్ వేదికగా విరుచుకుపడ్డారు. హెచ్‌సీయూ భూములను తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లు దోచుకున్న తప్పుడు పనికి సహకరించినందుకు ఒక రోడ్డును సృష్టించారని హాట్ కామెంట్స్ చేశారు. సీఎం రమేశ్, సీఎం రేవంత్‌రెడ్డి ఇద్దరూ కలిసివస్తే హెచ్‌సీయూ రూ.10 వేల కోట్ల కుంభకోణం, రూ.1660 కోట్ల రోడ్డు కాంట్రాక్టుపై చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. 'నేను ఆనాడు చెప్పింది ఈనాడు రుజువైంది..అటెన్షన్ డైవర్షన్ కోసం పనికిరాని కథలు చెప్తున్నరు.. రూల్స్ బ్రేక్ చేయడం.. అనుకున్న వాళ్లకు అడ్డదారిలో కాంట్రాక్టు అప్పగించడం నీ దోస్త్ రేవంత్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య..నీ దోస్త్ రూ.10 వేల కోట్లు కొల్లగొట్టేందుకు సహకరించినందుకు నీకు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ రూ.1600 కోట్ల కాంట్రాక్ట్ అని తేటతెల్లమైంది'అంటూ నిప్పులు చెరిగారు. ఈ కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే బీజేపీలో బీఆర్ఎస్ విలీనమనే పనికిరాని, పసలేని చెత్త అంశాన్ని తెరపైకి తెస్తున్నారని మండిపడ్డారు. 'తెలంగాణ ప్రజల కోసం పుట్టిన పార్టీ..రాష్ట్ర సాధన కోసం పోరాడిన పార్టీ..అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిపిన పార్టీ.. ఏనాడూ ఏ పార్టీలోనూ విలీనమయ్యే ప్రసక్తే లేదని తెలంగాణ ప్రజలకు తెలుసు'అని స్పష్టంచేశారు. ఇరకాటంలో పడిన ప్రతిసారీ ఇటు కాంగ్రెస్, అటు బీజేపీ అక్కరకురాని చెత్త విషయాన్ని తెరపైకి తెచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని గందరగోళ పరచాలని చూస్తున్నాయని మండిపడ్డారు. దమ్ముంటే రేవంత్‌రెడ్డి..రమేశ్ ఇద్దరూ కలిసి చర్చకు రావాలని సవాల్ విసిరారు.

# చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు

: మంత్రి కొల్లు రవీంద్ర

కృష్ణా: రాష్ట్రంలో జరుగుతున్న సుపరిపాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. వైకాపా హయాంలో ప్రజలు బాగా విసిగిపోయారని, ఏదైనా సమస్య చెప్పుకోవాలంటే భయపడే పరిస్థితి ఉండేదని తెలిపారు. మరోసారి వైకాపాకు అధికారం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా లేరని చెప్పారు. పెనమలూరు నియోజకవర్గంలోని కంకిపాడులో శనివారం ఆయన పర్యటించారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల స్పందన ఎలా ఉందని



ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమించి, నిధులు సమకూర్చి రాష్ట్రాన్ని అభివృద్ధివైపు తీసుకెళ్తున్నారన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ (నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్) నిధులను రహదారుల అభివృద్ధికి వినియోగించినట్లు పేర్కొన్నారు. సుమారు 90 శాతం రహదారులను పూర్తి చేసినట్లు వెల్లడించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి నాయకులు, కార్యకర్తలు ఇప్పటినుంచే సన్నద్ధం కావాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విస్తృతస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు కొండ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

: సురేశ్ కుమార్

విజయవాడ: పేద మహిళలకు ఆర్థిక భరోసా కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ అన్నారు. విజయవాడలోని పంజా సెంటర్‌లో తొలిసారిగా ఏర్పాటు చేసిన తృప్తి క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నెల్లూరులో ప్రారంభించిన తృప్తి క్యాంటీన్ విజయవంతం కావడంతో విజయవాడలో తొలిసారిగా ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో 750 క్యాంటీన్లు ఏర్పాటు చేయాలనేది లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. మెప్మా సహకారంతో బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని స్వయం సహాయక మహిళలతో వీటిని ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.10 లక్షల కంటే ఎక్కువ ఆదాయం తెప్పించడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. మెప్మా ఉత్పత్తులకు ఒక బ్రాండ్ కల్పిస్తామని, భవిష్యత్తులో మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సాహిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, మెప్మా డైరెక్టర్ తేజ్ భరత్, తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి..

* **ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలు సకాలంలో పూర్తి చేయాలి..**
* **వర్షా కాలంలో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించాలి...**
* **ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి**




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ప్రజా ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను సకాలంలో పూర్తి చేయాలని, పనులకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రెడ్డి అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దిశా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత అక్టోబర్లో నిర్వహించిన దిశా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, పనుల పురోగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గతంలో తీసుకున్న నిర్ణయాలు తప్పకుండా అమలు చేయాలని పనులను త్వరితగతను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, పాము కాటు గురి అయ్యే వారికి కావలసిన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలోని పట్వారి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో అంబులెన్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా అవసరమైన సిబ్బందిని నియమించాలని అన్నారు. గుండాల మండలం లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా అభివృద్ధి పరచాలన్నారు. సీజనల్ వ్యాధులు అయినటువంటి మలేరియా,డెంగ్యూ, అతి సార ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్ల నిర్మాణం పై అధికారులు సరైన నివేదికలు ఇవ్వకుండా పనులు జాప్యం చేయడంపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులకు తగిన సమాచారం అందించాలని దాని ద్వారా పనులు త్వరితగతిన పూర్తి చేయగలమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రెడ్డి పనులు పూర్తి చేయడంలో విఫలమైన కాంట్రాక్టర్లను గుర్తించి వారిని బ్లాక్ లిస్ట్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో శిధిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలు, అంగన్వాడీ భవనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను త్వరితగతిన తొలగించి నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీలో వృద్ధులు వేలిముద్రలు పడకుండా ఇబ్బందులకు గురవుతున్నారని, కావున ప్రతి ఒక్క రేషన్ షాప్ నందు కౌంటర్లు ఏర్పాటు చేసి రేషన్ కార్డుకు ఫోన్ నెంబర్ అనుసంధానం చేయడం ద్వారా బియ్యం పంపిణీ చేయాలని ఆ దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ ద్వారా రేషన్ కార్డుల సంఖ్య పెరిగిందని దానికి అనుగుణంగా రేషన్ షాపులను పెంచాలని దాని ద్వారా నిరుద్యోగులకు అవకాశం దొరుకుతుంది అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో క్షేత్ర స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు మంజూరులో అలసత్వం ప్రదర్శిస్తే వారి పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమీక్షలో భాగంగా రైల్వే, బిఎస్ఎన్ఎల్, ఉపాధి హామీ పథకం, ఇంజనీరింగ్ తదితర శాఖల ద్వారా చేపడుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలపై చర్చించారు. పాఠశాలలో ప్రహరీ గోడల నిర్మాణం ఎక్కడైతే అవసరం ఉన్నదో అక్కడ నూతన పద్ధతి ద్వారా మట్టి ఇటుకలతో ప్రహరీ గోడలు నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఆర్టికల్ 279 ద్వారా భవన నిర్మాణాలు, అదనపు తరగతి గదులు, రోడ్లు మంజూరు వంటి ప్రతిపాదనను అందజేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్ , భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన , అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుచిత వాఖ్యలు చేసిన ఎమ్మెల్యే పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

* **కొత్త సుశాంత్ గౌడ్**



మేడిపల్లి , ప్రజాస్ఫూర్తి :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు నిరాధారమైన ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొత్త సుశాంత్ గౌడ్ మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, బీరప్ప, గణేష్ నాయక్ ,ఉమేషచారీ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నాం

* **బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి పరచడమే తన లక్ష్యమన్నారు.

## భూదేవి హిల్స్ డి బ్లాక్ లో గణేష్ షెడ్డు నిర్మాణం కోసం పూజలు



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ డి బ్లాక్ లో నూతన గణేష్ షెడ్డు నిర్మాణం కోసం శనివారం స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా షెడ్డు నిర్మాణ దాత భూదేవి హిల్స్ వ్యవస్థాపకులు పొట్లపల్లి బాలకృష్ణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో భూదేవి హిల్స్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **రెసిడెన్షియల్ స్కూళ్లలో మెడికల్ క్యాంపులు**
- **మండల వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజు**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: సీజనల్ వ్యాధులు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ మండల వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజు అన్నారు. చౌటుప్పల్ మండలం పరిధిలోని 8రెసిడెన్షియల్ స్కూళ్లలో శనివారం మెడికల్ క్యాంపులు నిర్వహించారు. విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కాటంరాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు చౌటుప్పల్ మండల కేంద్రం బాలికల గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాల, లక్కారం పరిధిలోని మోడల్ స్కూల్, అంకిరెడ్డిగూడెంలోని మైనార్టీ రెసిడెన్షియల్, నెలపట్లలోని ఎస్సీ హాస్టల్, తుప్రాన్ పేటలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర, బాలికల గురుకులాలు, బాలికల సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించామన్నారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలను తెలుసుకొని తగిన మందులను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సంపత్, నరేష్, జయంత్, శివకుమార్, సూపర్వైజర్లు మనోహర్, సత్యనారాయణ, శశికళ, ఝాన్సీ, ఎం ఎల్ హెచ్ పి లు డాక్టర్ సౌజన్య, ప్రణతి, పారిజాత, జ్యోతి, రజిత, స్టాఫ్ నర్స్ ఖలీల్, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు సునీత, పద్మ, మెడికల్ ఆఫీసర్ అనిత, ప్రవీణ్ రెడ్డి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆయన ఇల్లు నాణేల మ్యూజియం...

* **చరిత్రను నాణేల రూపంలో పరిచయం చేస్తున్న మానాల వెంకటేశ్వర్లు**




ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: పాత చారిత్రక నాణేలను భద్రపరిచే అభిరుచిని స్ఫూర్తిగా మలుచుకున్న మానాల వెంకన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఓ మారుమూల గిరిజన ప్రాంతం గుండాల మండలం కు చెందినవారు. కిరాణ షాప్ నిర్వహిస్తూ గత 40 సంవత్సరాలుగా పురాతన నాణేల సేకరణకు తన జీవితం అంకితమిచ్చారు. స్వాతంత్ర్యం రాక ముందటి కాలానికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీ, బ్రిటిష్ పాలన, నిజాం పరిపాలన, రాజుల కాలం నాటి నాణేలు అణా అంతకన్నా చిన్నవి 22 నాణేలు అలాగే స్వాతంత్రం వచ్చిన తర్వాత 1పైసా 2 పైసాలు, 3 పైసలు, 4 పైసలు, 5 పైసలు,10 పైసలు, 20 పైసలు, 25 పైసలు, 50 పైసలు, 1రూపాయి, 2 రూ, 5రూ,10 రూ, 20 రూ, 50 రూ, వంద నోట్లు ఉన్నాయి. భారత ప్రభుత్వం విడుదల చేసిన రిపబ్లిక్ ఇండియా నాణేలు అలా ఆయన దగ్గర సురక్షితంగా భద్రపరచబడ్డాయి. తన షాప్‌కు వచ్చే కస్టమర్ల నుంచి పాత నాణేలను సేకరించడం ద్వారా ఈ అరుదైన నాణేల సంగ్రహాన్ని విస్తరిస్తున్న వెంకన్న చరిత్రపై అవగాహన లేకుండా పెరుగుతున్న నేటి తరానికి ఒక సంపదగా ఈ సమాచారం అందించాలని భావిస్తున్నారు. డిజిటల్ లావాదేవీల ఆధిపత్యంలో నాణేల వాడకం తగ్గుతున్న నేపథ్యంలో, తాను సేకరించిన నాణేల ద్వారా విద్యార్థులకు చరిత్రపై అవగాహన కల్పించాలని సంకల్పించుకున్నారు. త్వరలో తన ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నాణేల పరిచయ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భవిష్యత్ తరాలకు మన భారతదేశ చరిత్రను తెలియజేయాలన్న చిరు కోరికే నా నాణేల సేకరణ అభిరుచి వెనుక నన్ను నడిపిస్తున్న శక్తి అని మానాల వెంకన్న పేర్కొన్నారు. చరిత్రపై ప్రేమ, నాణేలపై మక్కువ కలిగినవారు తప్పక సందర్శించవలసిన ఓ ప్రత్యేకత ఆయన ఇల్లు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

* **బిఆర్ఎస్ పార్టీ విప్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్ (పీపీఈ కిట్లను) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్నారు. కరోనా వంటి విపత్కర సమయంలో కూడా తమ సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం కూడా ఎంతో కీలకమన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు. పారిశుద్ధ్య కార్మికులు తమ వ్యక్తిగత రక్షణ కోసం ఈ కిట్లను వినియోగించుకొని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ, ఏఎంహెచ్ఓ కవిత, ఎస్ఎఫ్ఏ లు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వర్క్ షాప్ ను జయప్రదం చేయాలి

* **గంగాదేవి సైదులు**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ఈ నెల 29న చౌటుప్పల్ లో నిర్వహించ తలపెట్టిన జిల్లా వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో శనివారం ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం ఆధునిక కాలంలోను సమాజాన్ని తిరోగమానం వైపు తీసుకెళ్తుందని ఆరోపించారు. ప్రపంచంలో ఎన్నో దేశాలు మన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని,తమ రాజ్యాంగాలను రూపొందించుకున్నాయన్నారు. కానీ, మన దేశంలోని మతోన్మాద శక్తులు మన రాజ్యాంగంపై దాడులు చేస్తూ, దేశాన్ని అన్ని విధాల ఆదోగతి పాలు చేస్తున్నాయని ఆరోపించారు. పార్టీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలపై నిర్మితమైన చరిత్రను గుర్తుచేస్తూ, సమాజంలో దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజల హక్కుల కోసమే పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. పార్టీని బలోపేతం దిశగా కార్యకర్తలను నిర్మాణపరంగా తయారు చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న జిల్లా వర్క్ షాప్ ను జయప్రదం చెయ్యాలని కోరారు.



## జిల్లా మహాసభను విజయవంతం చేయాలి...

- **బచ్చనగోని గాలయ్య**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ఈ నెల 29వ తేదీన వలిగొండలో నిర్వహించ తలపెట్టిన సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో మహాసభ మహాసభ కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బచ్చనగోని గాలయ్య మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రజాసమస్యలు పరిష్కారం కోసం సిపిఐ అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని, ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వాలు కృషిచేయాలన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలని, అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చేయాలని, పైరవీలు లేని పాలనను అందించాలని కోరారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం, ప్రజా పోరాటాల రూపకల్పనకు జిల్లా మహాసభలో సుదీర్ఘంగా చర్చించి, భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామన్నారు. ఈ మహాసభకు జిల్లాలోని అన్ని మండలాల ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ళ మోహన్ రెడ్డి, పిల్లి శంకర్, ఉడుత రామలింగం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, రోషనగారి అంజయ్య, నీళ్ల బిక్షపతి, కుంటి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా పేరెంట్స్ డే కార్యక్రమం

ప్రజాస్ఫూర్తి , కాప్రా : స్థానిక నారాయణ పాఠశాలలో పేరెంట్స్ డే సందర్భంగా "మన సంస్కృతి మన కుటుంబం" అనే కార్యక్రమం ప్రిన్సిపల్ మంజు భార్గవి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. తెలంగాణ సంస్కృతిలో కుటుంబ వ్యవస్థ ముఖ్యమైనది అనేక సాంప్రదాయ ఆచారాలు కుటుంబాల చుట్టూ తిరుగుతాయి. బోనాలు బతుకమ్మ వంటి పండుగలు కుటుంబ సభ్యులందరూ కలిసి జరుపుకునే ముఖ్యమైన వేడుకలు. సాంకేతికంగా అభివృద్ధి పథంలో పరిగెడుతున్న ఈ రోజుల్లో విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ,పండుగలు, ఆటలు, పిండివంటలు వంటి ఎన్నో విషయాలను పరిచయం చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు చక్కని సంప్రదాయ దుస్తులతో విచ్చేశారు. సంస్కృతిని కాపాడే విషయంలో సాంప్రదాయ దుస్తులు ప్రధాన పాత్ర వహిస్తాయి .దీనిలో భాగంగా తెలంగాణ చేనేత వస్త్రాలలో ముఖ్యమైన పోచంపల్లి ,సిరిసిల్ల, గద్వాల వంటి ప్రాంతాల వస్త్రాలను ప్రదర్శించారు .విద్యార్థుల తల్లిదండ్రులు వారి చిన్నతనంలో ఆడుకున్న గోటీలు, చెర్రగోనే,టైరాట, తొక్కుడు బిళ్ళ, పచ్చీసు, వన గుంటలు, అష్టాచమ్మా కచ్చకాయలు ఇలాంటి ఎన్నో రకాల ఆటలతో అలరించారు. తెలంగాణ సాంప్రదాయ పిండి వంటల్లో భాగంగా జొన్న రొట్టె, సర్వపిండి, వడప్పులు,అటుకులు శనగలు, పేలాలు మురుకులు, సకినాలు వంటి ఎన్నో తెలంగాణ రుచులను వంటకాలను పరిచయం చేశారు. విద్యార్థులకు వాటి ప్రాముఖ్యతను తెలి



పారు. తెలంగాణలో జరుపుకునే పండుగలలో బోనాలు, బతకమ్మ ముఖ్యమైనవి. విద్యార్థుల తల్లిదండ్రులు రకరకాల బోనాలతో,బతుకమ్మలతో ఈ కార్యక్రమంలో అత్యుత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలలో బతుకమ్మ పాటలు, ఆటలు, కోలాటం ప్రత్యేకంగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల శోభాయమానంగా అలంకరించుకుంది .ఈ సందర్భంగా ఏజీఎం పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా అంతరించిపోతున్న మన సంస్కృతి, ఆహారపు అలవాట్లను కాపాడుకోవచ్చు అన్నారు. ఇటువంటి కార్యక్రమా లలో విద్యార్థుల తల్లిదండ్రులు చురుకుగా పాల్గొని తమ ఉనికిని కాపాడుకోవాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల నిర్వహించిన ఈ కార్యక్రమానికి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా తమ మధురస్మృతులు జ్ఞప్తికి వచ్చాయన్నారు. కనుమరుగవుతున్న ఈ ఆటల గురించి తెలిపారు. శారీరక వ్యాయామం, మేధస్సు కోసం ఇటువంటి ఆటలు కూడా విద్యార్థులకు తెలియవలసిన అవసరం ఎంతో ఉందన్నారు.జంక్ ఫుడ్ కు అలవాటు పడకుండా మన సాంప్రదాయ వంటకాలకు ప్రాధాన్యత నివ్వాలని తన భావాన్ని వ్యక్తం చేశారు. ఇందులో ఆసక్తిగా పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ప్రజాస్ఫూర్తి , కాప్రా : విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ కన్వెన్షన్ చక్రిపురం లో జరిగిన ఇ సి ఐ ఎల్ నారాయణ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు ఫీజు మొత్తం తానే చెల్లిస్తాను అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జోనల్ ఇంఛార్జి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ వేణు కుమార్ రెడ్డి ,డీన్ పవన్ కుమార్ . స్థానిక నాయకులు నేమూరీ మహేష్ గౌడ్, బైరీ నవీన్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీశైలం, ప్రసాద్ రెడ్డి, సురేష్ రెడ్డి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు రద్దు

* ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నత న్యాయ స్థానం



ప్రజాస్ఫూర్తి , కాప్రా : ఇటీవల నియమించిన కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు రద్దయ్యింది. ఈ మేరకు ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఈనెల 11వ తేదీన కుషాయిగూడ లోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు 13 మంది సభ్యులను నియమస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అదే రోజు దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ఈవో వీరేశం ఎన్నికైన ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులతో ప్రమాణం చేయించి బాధ్యతలను అప్పగించారు. అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ట్రస్ట్ బోర్డు సభ్యుల ఉత్తర్వులపై వెంకటేశ్వర స్వామి ఆలయ ఫౌండర్ ట్రస్ట్ సభ్యుడు, ఆలయ చైర్మన్ వుప్పల యాదగిరి రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వం జారీచేసిన పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యుల ఉత్తర్వులను రద్దు చేసింది. అలాగే తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయని స్పష్టం చేసింది. ఈ విషయమై ఆలయ ఈవో వీరేశం ను వివరణ కోరగా... ఆలయ ట్రస్ట్ బోర్డ్ కమిటీ రద్దయినట్లు తమకు ఎలాంటి ఉత్తర్వులు అందలేదన్నారు. ఇక కమిటీ నియామకంకు సంబంధించిన అంశం తన పరిధిలో లేదని, రాష్ట్ర ప్రభుత్వంకు సంబంధించిన అంశమని ఆయన తెలిపారు. దేవదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలను సారం తాను బాధ్యతలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి: బిజెపి



రాజాపేట , ప్రజా స్ఫూర్తి : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని స్థానిక ఎన్నికల మండల కన్వీనర్ కానుకటి శ్రీనివాసరెడ్డి అన్నారు.రాజపేట మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మేకల రమేష్ అధ్యక్షతన శనివారం వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఫంక్షన్ హాల్లో ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల గురించి చెర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్నికల మండల కన్వీనర్ కానుగంటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజి మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, జిల్లా నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పుట్ట వీరయ్య, ప్రధాన కార్యదర్శిలు ఎర్రగొకుల వినోద్, మెండు భగవాన్ రెడ్డి,ఉపాధ్యక్షులు శాపురం శ్రీశైలం, బోనాల కర్ణాకర్, ముత్యం రాజు, కోయ మధు, సంగెం వేణు, బూర్గు వెంకటేష్,దొంతి బాబు,బూర్గు మధు తదితరులు పాల్గొన్నారు.



* సామాజిక బాధ్యతతో వీడియో సందేశం
* వర్షా కాలంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు

## సెల్యూట్ సీఐ సార్

ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్ : గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ కోరాడు.సోషల్ మీడియాలో వీడియో ద్వారా వర్షం పడే సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాల బారిన పడకుండా ఉండొచ్చని పలు సూచనలు చేసాడు.విధ్యుత్ స్థంబాలు ముట్టుకుంటే షాక్ వచ్చే ప్రమాదం ఉందని, చిన్నపిల్లలు అటు వైపు వెళ్లకుండా అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించాలని కోరారు.మట్టి ఇండ్లు, పెంకుటిల్లు, మట్టి గోడలు ఎక్కువ వర్షానికి కూలిపోయే ప్రమాదం ఉందని, అలాంటి ఇంట్లో వుండేవారు వీలైతే కొన్ని రోజులు తమ బంధువుల ఇళ్లలో ఉండాలని సూచించారు.భారీ వర్షాలకు మ్యాన్ హోల్స్ మూత లేకుండా ప్రమాదకరంగా వుంటాయన్నారు. రాత్రి వేళల్లో మ్యాన్ హోల్స్ కు మూతలేని విషయం వర్షపు నీటి ప్రవాహంలో కనిపించదని, కొత్త రోడ్డులో అయితే ఎక్కడ మ్యాన్ హోల్ ఉందొ ఎక్కడ లేదో తెలువదు కనుక తెలిసిన రోడ్డులోనే ప్రయాణిస్తే ప్రమాదం నుండి బయట పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నాడు.ఈదురు గాలులతో వర్షాలు కురుస్తున్న తరుణంలో చెట్లు విరిగిపడే ప్రమాదం ఉందని, వర్షం పడే సమయంలో వీలైనంత వరకు చెట్ల కింద నిల్చోకుండా ఉండాలని ప్రజల్ని అప్రమత్తం చేసారు. పైన పేర్కొన్న విషయాలలో ఏదన్నా ఆపద వస్తే సహాయం కోసం 100 నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపాడు. నేరాల నియంత్రణతోపాటు సామజిక బాధ్యతతో వ్యవహరించి ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రయత్నం చేసిన సీఐ గడ్డం మల్లేష్ పనితీరు అభినందనీయం అంటున్నారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు.



## కార్పోరేట్ కు ధీటుగా ఇల్లెందు ప్రైవేటు స్కూల్స్ లో నాణ్యమైన విద్య

* ఘనంగా ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం,

ప్రజాస్ఫూర్తి, ఇల్లెందు : ప్రైవేటు పాఠశాలల్లో తమ పిల్లలను చదివించాలనే కోరిక ఉన్న పేద తల్లి తండ్రులకు అందుబాటు ఫీజులతో, నగరాల్లోని కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ఇల్లెందు డివిజన్ లోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని ఆ సంఘం నాయకులు తెలిపారు. ట్రస్మా అనుబంధ ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇల్లెందు డివిజన్ ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం డివిజన్ అధ్యక్షుడు జవహర్ హైస్కూల్ వెంకటస్వామి అధ్యక్షతన ఘనంగా జరిగింది. శుక్రవారం రాత్రి స్థానిక 14 నెంబర్ బస్తీ లోని మార్గదర్శిని హైస్కూల్ లో జరిగిన సమావేశంలో అనేక విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర నాయకులు తుమ్మలపల్లి ప్రసాద్ మాట్లాడుతూ కార్పోరేట్ విద్యా సంస్థల వ్యాపార ప్రకటనల ముందు తమ లాంటి బడ్జెట్ పాఠశాలలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని అన్నారు. ప్రభుత్వం, పౌర సమాజం కార్పోరేట్ విద్యా సంస్థలతో బడ్జెట్ పాఠశాలలను పోల్చి చూడవద్దని కోరారు. తాము జీవనోపాధి పొందుతూ అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ సంపూర్ణ అక్షరాస్యత కోసం తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు, ఇల్లెందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ట్రస్మా జిల్లా నాయకులు సరస్వతి హైస్కూల్ నామా సుధాకర్, మాంటిస్సోరి హైస్కూల్ డాక్టర్ సుధాకర్, మార్గదర్శిని హైస్కూల్ డైరెక్టర్స్ యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ, ప్రియదర్శిని మహేందర్, మాస్టర్ మైండ్ హైస్కూల్ కరస్పాండెంట్ సర్వేశ్వరరావు, కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ రాం చందర్, ఎం ఆర్ జి నారాయణ హైస్కూల్ కరస్పాండెంట్ ఒంగూరి శ్రీను, స్వాతి స్కూల్ కరస్పాండెంట్ రామకృష్ణ, కొమరారం గ్రీన్ హుడ్ స్కూల్ కరస్పాండెంట్ సుధాకర్, జవహర్ హైస్కూల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం ప్రతి ఒక్కరి బాధ్యత






- తాళ్ళ సింగారంలో వన మహోత్సవం
- మున్సిపల్ కమిషనర్ వెంకట్రాం రెడ్డి

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకట్రాంరెడ్డి అన్నారు. 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 55వ రోజు చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తాళ్ళసింగారం గ్రామంలోని ముత్యాలమ్మ గుడి వద్ద వన మహోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మొక్కలు నాటారు. గ్రామ ప్రజలతో పాటు మున్సిపల్ కార్మికులతో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల నుంచి అమ్మ నాన్న అనాథాశ్రమం వెళ్ళే మార్గంలో 1కిలోమీటరు మేర మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. మొక్కలు పెరగడానికి గ్రామంలోని ప్రజలందరూ సహకరించాలని కోరారు. మొక్కల పెంపకంతో కలుషితమైన వాతావరణం నుంచి విముక్తి లభిస్తుందని, ఆక్సిజన్ విరివిగా పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంజయ్య, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, బత్తుల ఆంజనేయులు, దొనకొండ కృష్ణ, దొనకొండ నరసింహ, సానిటేషన్ ఇన్స్ పెక్టర్ హనుమాన్ ప్రసాద్, ఈఈ రేణు కుమార్, వార్డు సలీం, వెంకటేశ్, జవాన్ అంజయ్య, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## డిఎస్పీగా పదోన్నతి పొందిన దుమ్ముగూడెం ఇన్స్పెక్టర్ బి.అశోక్ ను అభినందించిన జిల్లా ఎస్పీ



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందులకు గాను దుమ్ముగూడెం సిఐగా విధులు నిర్వర్తిస్తున్న బి.అశోక్ కి డిఎస్పీగా పదోన్నతిని కల్పిస్తూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది.ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ని ఎస్పీ కార్యాలయంలో శనివారం ఇన్స్పెక్టర్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు.డిఎస్పీగా పదోన్నతి పొందిన బి.అశోక్ ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## దళపతితో యువ నేతలు




ప్రజాస్ఫూర్తి, దుండిగల్ : ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ వీఎన్ఆర్ గార్డెన్స్ లో బిఆర్ఎస్వీ విద్యార్థి విభాగం రాష్ట్ర స్థాయి సదస్సు కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ గధను అందజేసాడు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కడారి స్వామి, పడాల సతీష్, కర్నే అరవింద్ తదితరులు వున్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేస్తాం

* బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు వినోద్ నాయక్



యాదగిరిగుట్ట, ప్రజా స్ఫూర్తి: రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మండల కేంద్రంలో అధిక స్థానాల్లో బిజెపి జెండా ఎగరవేస్తామని బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం అన్నారు. మండలంలోని చీకటి మామిడి గ్రామంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు వినోద్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశీల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసం కోల్పోయారని ఆయన అన్నారు. బిజెపి కార్యకర్తలు అంతా సైనికుల్లా పనిచేసే విజయం సాధించే దిశగా అడుగులు వేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పకీరు రాజేందర్ రెడ్డి, మండల కన్వీనర్ గుండ్ల గోపాల్ , మండల నాయకులు జిల్లా నాయకులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# కొండపైన పిఆర్ఓ వ్యవస్థ ను తక్షణ రద్దు చేయాలి

*** బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్**

యాదగిరిగుట్ట, ప్రజా స్ఫూర్తి : ఇటీవల విడుదల చేసినటువంటి టెండర్లు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ పేరుతో షాపు టెండర్లు పిలవడం జరిగింది ఇది పూర్తిగా సిగ్గుమాలిన చర్య అని పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ అన్నారు. శనివారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కొండపైన డీఈవో భాస్కర్ శర్మ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ రాజకీయాలు చేయాలనుకుంటే ఇంకెక్కడైనా చేయాలి గాని దేవస్థానం కేంద్రంగా ప్రభుత్వం ఇలా రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం మీ అయ్య జాగిర్ అనుకుంటున్నారా లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ అనుకుంటారా తక్షణం యొక్క నోటిఫికేషన్ రద్దు చేయాలని, దీంతోపాటు ఇటీవల సత్యనారాయణ స్వామి వారి యొక్క ప్రతిమల విషయంలో టెండర్లను గోల్మాల్ జరిగిందన్నారు. డేటు టైము లేకుండా



టెండర్ వేసి తిరిగి రద్దు చేయడం జరిగిందన్నారు. ఆ యొక్క శాఖ అధికారుల పైన తక్షణం చర్యలు తీసుకోవాలి దాంతోపాటు దాదాపు 3 నెలలు అవుతున్న కూడా విద్యుత్ స్తంభాల కు బిగించిన లైటింగ్ బోర్డుల కంపెనీ పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. భారీగా ముడుపులు ముట్టినాయి కాబట్టే అధికారులు ఇలా నిమ్మక నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. రాయగిరి బ్రిడ్జిమెంట్ , పట్టణంలో కొన్ని ప్రదేశాలు ఆ యొక్క బోర్డుల బరువుకు స్తంభాలు పక్కకు పెరుగుతున్నాయి ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు దీనికి బాధ్యతలు కొండపైన పిఆర్ఓ వ్యవస్థ ను తక్షణ రద్దు చేయాలన్నారు. ఇది దర్శనాల దందా అయిపోయింది దేవస్థానానికి దూర ప్రాంతాల నుంచి వచ్చేటువంటి భక్తులకు ద్విచక్ర వాహనాలను కొండపైకి అనుమతించాలన్నారు. అనుబంధ దేవాలయం అయినటువంటి పాత గుట్టలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మౌలిక వసతులు కల్పించాలన్నారు. అక్కడ వసతి గృహాలు ఏర్పాటు చేయాలని భక్తుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకొని ఆ యొక్క దేవస్థానం పైన ఆధారపడిన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి కావున తక్షణమే అక్కడ అభివృద్ధి చేయాలి లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టేట్ సెల్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మండల మాజీ అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, స్టేట్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి ,పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజి నరేష్ ,కార్యదర్శులు సత్యనారాయణ ,సురేష్ ,సీనియర్ నాయకులు నల్ల వెంకటరెడ్డి ,సుదుగు రాజిరెడ్డి ,బోడ బుచ్చిబాబు ,వంశీ ,నవీన్ ,కొన్ని ప్రశాంత్ ,సంద ప్రవీణ్ ,కర్ర శామ్ శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వనమహోత్సవం



యాదగిరిగుట్ట, ప్రజా స్ఫూర్తి : యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు ,రాళ్ల జనగాం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విద్యుత్ ట్రాన్స్ఫారం ప్రారంభించారు. జంగంపల్లి గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన,మల్లాపూర్ గ్రామంలో సిసిరోడ్డు, కమ్యూనిటిల్ హాల్, అంగన్వాడి భవనం, సిసిరోడ్లు,శంకుస్థాపన చేసారు. సైదాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు.మాసాయిపేట గ్రామంలో సీసీ రోడ్డు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శంకుస్థాపన, గౌరయిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శంకుస్థాపన చేసారు. యాదగిరిగుట్ట మండలం సాధువెల్లి గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాచారం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

## గంజాయి కలిగిన వ్యక్తి రిమాండ్

- **పరారీలో మరో వ్యక్తి**
- **102 గ్రాముల గంజాయి స్వాధీనం**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: గంజాయి కలిగి ఉన్న ముస్తాబాద్ గ్రామానికి చెందిన మందాట చందు అనే యువకున్ని ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్.గణేష్ రిమాండ్‌కు తరలించారు. చందు తన స్నేహితుడైన మనోజ్ వద్ద గంజాయిని కొని అందులో నుంచి కొంచెం తాగి మిగిలిన గంజాయిని అమ్మేందుకు ముస్తాబాద్ శివారులోకి రాగా అతన్ని పట్టుకొని, అతని వద్ద నుంచి 102 గ్రామాల గంజాయి, ఒక ముబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. అతన్ని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. చందు స్నేహితుడు మనోజ్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.

## ఘనంగా ట్రపసా చైర్మన్ జన్మదిన వేడుకలు



ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్ : తెలంగాణ రాష్ట్ర అఫడబుల్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్య సంఘం ( ట్రాపసా ) కుత్బుల్లాపూర్ చైర్మన్ కోలా వెంకటేశం ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సూరారం లోని నార్త్ సిటీ పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఆయనతో కేకులు కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని పలు స్వచ్ఛంద కార్యక్రమాలను చేపట్టారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బాక్సులు, సూరారం కాలనిలోని వికలాంగులకు చీరలు పంపిణీ చేశారు. ట్రాపసా కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్, కోశాధికారి శ్రీశైలం, వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నరసింహులు గౌడ్, సంస్కృతి పాఠశాల కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజు ఆయనకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేటీఆర్ అడ్డగోలుగా ప్రేలాపనలు చేస్తున్నారు

*** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి, ప్రజా స్ఫూర్తి : కేటీఆర్ అడ్డగోలుగా ప్రేలాపనలు చేస్తున్నారని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం అసెంబ్లీ సీఎల్పీ మీడియా హాల్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రులు, నాయకులు, ఐఎఎస్ లు, పోలీసులు ఎవరినీ వదలకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి పైన సభ్యత, సంస్కారం లేకుండా కనీస గౌరవం ఇవ్వకుండా విమర్శలు చేస్తున్నారన్నారు. పోలీసులు వెధవలు, పశువులా,మనుషులా, అన్నం తింటున్నారా లేక గడ్డి తింటున్నారా అని కేటీఆర్ దూషించాడన్నారు. కేటీఆర్ తీరు తెలంగాణ ప్రజలు తలవంచుకునేలా ఉందన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్ల పాటు పనిచేసింది ఇదే పోలీసులు అన్న విషయాన్ని మరిచిపోతున్నారన్నారు. తమ హయాంలో పోలీసులు, అధికారులను మెచ్చుకున్న కేటీఆర్ ఇప్పుడు దూషిస్తున్నాడన్నారు. అసెంబ్లీలో చిత్తుగా ఓడిపోయారు.. పార్లమెంటు ఎన్నికల్లో జీరో చేశారు.. అయినా అహంకారం తగ్గలేదన్నారు. అవినీతి డబ్బుతో కేటీఆర్ కు అహంకారం పెరిగిపోయిందన్నారు. అవినీతి డబ్బు మదంతో కేటీఆర్ మాట్లాడుతున్నాడన్నారు. కేటీఆర్ తన తీరు మార్చుకోకపోతే కాంగ్రెస్ కార్యకర్తలు తగిన




బుద్ధి చెపుతారన్నారు. కుటుంబంలో గొడవలతో కేటీఆర్ అసహనంలో ఉన్నాడన్నారు. ఒక వైపు చెల్లె, మరో వైపు బావ కేటీఆర్ ను చికాకు పెడుతున్నారు..స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టడానికి సీఎం పైన కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సజావుగా సాగిపోతున్నాయన్నారు. ఇందిరమ్మ, రేషన్ కార్డు లాంటి కార్యక్రమాలతో కేటీఆర్ కు భయం పట్టుకుందన్నారు. స్థానిక సంస్థల్లో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంటుందన్నారు. ఫ్యూచర్ సిటీ రోడ్డు కాంట్రాక్ట్ పైన కేటీఆర్ అనవసరంగా విమర్శలు చేస్తున్నారన్నారు. కాంట్రాక్టర్లు అన్ని పార్టీలో ఉన్నారు.. ఎవరు ఎక్కువ బిడ్ దాఖలు చేస్తే వాళ్లకే టెండర్ వస్తుందన్నారు. ఫ్యూచర్ సిటీ రోడ్డు టెండర్ నిబంధనల ప్రకారం ఇచ్చామన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కలెక్టర్లతో ని కాళ్లు మొక్కించుకున్నాడన్నారు. గద్దర్ లాంటి వారిని ప్రగతి భవన్ గేట్ దగ్గర నిలబెట్టారన్నారు.

## పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

*** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**

మేడ్చల్ ప్రతినిధి , (ప్రజాస్ఫూర్తి) : పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు . శనివారం షామీర్ పేట మండల ప్రజా పరిషత్ పాఠశాలను తూముకుంట మునిసిపల్ కమిషనర్ జ్యోతి ఇంచార్జ్ డిడబ్ల్యూ శారద లతో కలిసి అదనపు కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలకు ఎంతమంది రోజు హాజరవుతున్నారు, విద్యా బోధన విధానాలనుపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు , పిల్లలతో ఆమె ముచ్చటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారీగా వర్షాలు కురుస్తున్నందున వ్యాధులు ప్రబలకుండా పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మెనూ ప్రకారము నాణ్యమైన ఆహారం అందించుటకు రాజీ పడద్దని వారికి సూచించారు. పాఠశాల గదులను, వంటగదిని, పాఠశాల పరిసరాలను కలియ తిరిగి ఆమె పరిశీలించారు.పాఠశాలకు పలు



మరమ్మత్తులు నిర్వహించాలని ఉపాధ్యాయులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా , మరమ్మత్తులకు కావలసిన నిధుల కోసం ఎస్టిమేషన్ వేసి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించారు. పాఠశాల పరిసరాలలో అంగన్వాడీ కేంద్రం నిర్వహణకు ఒక గదిని కేటాయించాలని విద్యాశాఖ అధికారులకు అదనపు కలెక్టర్ విద్యాశాఖ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు .






## కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ

*** సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలి**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ , సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం ప్రతి ఒక్కరి బాధ్యత

- **తాళ్ళ సింగారంలో వన మహోత్సవం**
- **మున్సిపల్ కమిషనర్ వెంకట్రాం రెడ్డి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకట్రాంరెడ్డి అన్నారు. 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 55వ రోజు చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తాళ్ళసింగారం గ్రామంలోని ముత్యాలమ్మ గుడి వద్ద వన మహోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మొక్కలు నాటారు. గ్రామ ప్రజలతో పాటు మున్సిపల్ కార్మికులతో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల నుంచి అమ్మ నాన్న అనాథాశ్రమం వెళ్ళే మార్గంలో 1కిలోమీటరు మేర మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. మొక్కలు పెరగడానికి గ్రామంలోని ప్రజలందరూ సహకరించాలని కోరారు. మొక్కల పెంపకంతో కలుషితమైన వాతావరణం నుంచి విముక్తి లభిస్తుందని, ఆక్సిజన్ విరివిగా పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంజయ్య, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, బత్తుల ఆంజనేయులు, దొనకొండ కృష్ణ, దొనకొండ నరసింహ, సానిటేషన్ ఇన్స్ పెక్టర్ హనుమాన్ ప్రసాద్, ఈఈ రేణు కుమార్, వార్డు సలీం, వెంకటేశ్, జవాన్ అంజయ్య, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## సుసైడు స్టారు కౌశిక్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి. పత్తి కుమార్



ప్రజాస్ఫూర్తి, కాప్రా : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైనా కారు కూతలు కూసిన పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్ప కపోతే. నీకు పాడే కడుతామని మేడ్చల్ జిల్లా యస్సీ సెల్ అధ్య క్షులు పత్తి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో ప్రజలకి ఏమి చెయ్యలేక ప్రజలు కొడితే పాతాళంలోకి పోయిన్నారన్నారు. రేవంతన్న ప్రజాపాలన చేస్తుంటే ఓర్వలేక పిచ్చిపట్టిన కుక్కలాగా మొరుగుతా ఉన్నారు ఇప్పటికి అయిన బేషరతుగా క్షమాపణలు చెప్పాలని. లేనిచో గజ్జికుక్క కౌశిక్ రెడ్డి ని తరిమి కొడుతామని మేడ్చల్ జిల్లా యస్సీ సెల్ అద్యక్షులు పత్తి కుమార్ హెచ్చరించారు

## ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న గబ్బర్‌సింగ్ టీం సభ్యులు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, నిధి ఆగర్వాల్ కాంబోలో తెరకెక్కిన చిత్రం హరిహర వీరమల్లు. ఈ నెల 24వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం మిక్స్‌డ్ టాక్‌తో థియేటర్లలో దూసుకెళ్తుంది. ఈ క్రమంలో జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సినిమా హరిహర వీరమల్లు అఖండ విజయం అయినందున గబ్బర్ సింగ్, సాయి టీం సభ్యులు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ క్రమంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షులు, టీటీడీ బోర్డు మెంబర్ బి.మహేందర్ రెడ్డి దంపతులు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగం, కూకట్ పల్లి ఇంచార్జ్ ఉమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, కావ్య మండపాక, దామోదర్ రెడ్డి, అందరూ కలిసి సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో పవన్ కళ్యాణ్ తరపున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ తరుణంలో అమ్మవారి ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం అయినందున, సనాతన ధర్మం కోసం తీసిన సినిమా హరిహర వీరమల్లు సక్సెస్ అయినందున ఎంతో సంతోషంగా ఉందని గబ్బర్ సింగ్ టీం సభ్యులు అన్నారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దర్శనానికి పవన్ కళ్యాణ్ ని ఆహ్వానించాలని పార్టీ ఉపాధ్యక్షులు బి.మహేందర్ రెడ్డిని, రాధారం రాజలింగంని కోరడం జరిగిందని తెలిపారు.

# చేనేత రంగంలో తెలంగాణది ప్రత్యేక స్థానం: మంత్రి తుమ్మల

హైదరాబాద్: మహిళాశక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించే చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అదేశించారు. చేనేత, జౌళిశాఖ పథకాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించే వేడుకకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని సూచించారు. చేనేత రంగంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉందన్న తుమ్మల.. రాష్ట్రానికి చెందిన వివిధ రకాల చేనేత వస్త్రాలను జాతీయ చేనేత దినోత్సవం రోజు ఏర్పాటు చేసే ప్రదర్శనలో ఆయా సంఘాల ద్వారా ప్రదర్శించాలని సూచించారు. డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యతతో వస్త్రాలను ఉత్పత్తి



చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చేనేత రుణ మాఫీ పథకం లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేసి.. ఖాతాల్లో నిధులు జమచేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. నేతన్న పొదుపు, భరోసా పథకాలను పటిష్ఠంగా అమలు చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది: ఎంపీ రఘునందన్‌రావు

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని భాజపా ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. తెలంగాణ నుంచి ఇద్దరికి కేంద్రమంత్రి పదవులు దక్కాయని, వారిలో ఒకరు బీసీ నేతని గుర్తు చేశారు. బీజీ రిజర్వేషన్లపై చర్చించేందుకు ఎక్కడికైనా వస్తానన్నారు. '' బీసీలు 56 శాతం ఉంటే.. ముగ్గురికే రాష్ట్ర మంత్రి పదవులు ఇచ్చారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ చేయాలి. కేటీఆర్, ఎంపీ సి.ఎం.రమేశ్ అంశంపై పార్టీలో చర్చిస్తాం. హెచ్‌సీయూ భూముల అంశంలో కేటీఆర్ బట్టకాల్చి మాపై వేశారు. నాపై, కొండా విశ్వేశ్వర్‌రెడ్డిపై ఆరోపణలు చేశారు'' అని రఘునందన్‌రావు అన్నారు.



## రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే 'తెలంగాణ జాగృతి' ఊరుకోదు

**: కవిత**

కుత్బుల్లాపూర్: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నట్లు చెప్పారు. కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని అన్నారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించుకోవడమే లీడర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ''ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి. తల్లి గర్భంలో నుంచి ఎవరూ నాయకత్వ లక్షణాలతో పుట్టరు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందుకెళ్లేవాడే నాయకుడవుతాడు తప్ప.. మూస పద్ధతిలో కొనసాగేవాడు నాయకుడు కాలేడు. సామాజిక స్పృహ కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ 11 స్థానంలో ఉందని ఓ సర్వేలో తేలింది. తోటివారి గోప్యతకు, మర్యాదకు భంగం వాటిల్లకుండా పదునైన విమర్శలు చేయడం నేర్చుకోండి.




పక్కవాడిని తిడుతున్నారంటే కంటెంట్ లేనట్లు అర్థం. మహాత్మాగాంధీ ఎప్పుడూ ఎమ్మెల్యేగానో, ఎంపీగానో లేరు. కానీ, ఇప్పటికీ ఆయన్ని గుర్తు చేసుకుంటాం. తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉంది. సాంస్కృతిక నేపథ్యం లేకుండా ఏ జాతీ మనుగడ సాధించలేదు. సాంస్కృతిక నేపథ్యం లేని జాతి.. పునాది లేకుండా కట్టిన బిల్డింగ్ లాంటిది. తెలంగాణ జాతికి అద్భుతమైన నేపథ్యం ఉంది. దానిని పరిరక్షించేందుకే 'జాగృతి' పని చేస్తుంది. తెలంగాణ ఉద్యమ కాలంలో యాసను అవహేళన చేసిన ఓ వ్యక్తికి నంది అవార్డు ఇవ్వడాన్ని నిరసించిన ఒకే ఒక సంస్థ తెలంగాణ జాగృతి. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యక్తులైనా, ఎంత పెద్ద సమస్య అయినా ఎదురొడ్డి నిలిచిన సంస్థ ఇది. తెలంగాణ రాకముందు రాష్ట్రం కోసం పని చేశాం. వచ్చిన తర్వాత ప్రజల అభివృద్ధి కోసం పని చేశాం. రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే తెలంగాణ జాగృతి ఊరకోబోదు'' అని కవిత అన్నారు.

## ఉపాధ్యాయుల పదోన్నతులకు తెలంగాణ ప్రభుత్వం పచ్చజెండా

హైదరాబాద్: తెలంగాణలో ఉపాధ్యాయుల పదోన్నతులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. దీనికి సంబంధించిన దస్త్రంపై సీఎం రేవంత్‌రెడ్డి సంతకాలు చేశారు. ఈ నేపథ్యంలో త్వరలో ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు రానున్నాయి. దీనికి సంబంధించి రెండు రోజుల్లో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించే అవకాశం ఉంది. స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ హెడ్‌మాస్టర్‌లుగా పదోన్నతి రావాల్సి ఉంది. గతేడాది సుమారు 1500 మంది స్కూల్ అసిస్టెంట్లకు ఈమేరకు పదోన్నతి ఇచ్చారు. కొన్ని కారణాల వల్ల మల్టీజోన్2లో మిగిలిపోయినవి, పదవీ విరమణ వల్ల సుమారు 750 గెజిటెడ్ హెచ్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి ఇచ్చి వీటిని భర్తీ చేయాల్సి ఉంటుంది. కొంతకాలంగా ఉపాధ్యాయులు దీనికోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ఫైల్ క్లియర్ అయ్యింది. పదోన్నతులతో ఖాళీ అయ్యే స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ఎస్జీటీలతో భర్తీ చేయనున్నారు. అదేవిధంగా డీఎస్సీ 2012 తర్వాత పీఈటీ, భాష పండితులకు కూడా అప్‌గ్రేడ్ చేయాల్సి ఉంది. వీరు దాదాపు 800 మంది ఉన్నారు. వారి పదోన్నతికి కూడా ప్రభుత్వం అనుమతించినట్లు సమాచారం. ఇలా దాదాపు 2 వేల మంది పదోన్నతులు పొందే అవకాశం ఉంది. జూన్ 30 వరకు ఉన్న ఖాళీలను ఆధారంగా తీసుకుని ఈ ప్రక్రియ చేపట్టనున్నట్లు సమాచారం. ఇప్పటికే చాలా పాఠశాలల్లో రెగ్యులర్ హెడ్‌మాస్టర్లు లేకపోవడం వల్ల.. ఈ కొరత తీర్చేందుకు ప్రభుత్వం వేగంగా ఈ ప్రక్రియను పూర్తిచేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఇతర పార్టీల్లో విలీనమయ్యే ప్రసక్తే లేదు: కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణ ప్రజల కోసం పుట్టి, పోరాడిన భారాస రాష్ట్ర సమితి ఇప్పుడే కాదు.. ఎప్పటికీ ఏ ఇతర పార్టీలో విలీనమయ్యే ప్రసక్తే లేదని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఆ విషయం తెలంగాణ ప్రజలకు కూడా తెలుసన్నారు. ఇరకాటంలో పడిన ప్రతిసారీ కాంగ్రెస్, భాజపా నేతలు ఈ పనికిరాని చెత్త అంశాన్ని తెరమీదకు తీసుకొచ్చి, రాష్ట్ర ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆక్షేపించారు. ఎంపీ సి.ఎం. రమేశ్, ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి ఇద్దరూ కలిసి వస్తే.. హెచ్‌సీయూ రూ.10 వేల కోట్ల కుంభకోణంపైనా, రూ.1660 కోట్ల రోడ్ కాంట్రాక్ట్ స్కామ్ పైనా కలిసి చర్చిద్దామని సవాల్ విసిరారు. సి.ఎం. రమేశ్ చేసిన ఆరోపణలపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కుమ్మక్కు రాజకీయం తెలంగాణలో జరుగుతోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ సి.ఎం. రమేశ్‌ల బాగోతాన్ని తాను బయట పెట్టడంతో ఏం చేయాలో తోచక ఇద్దరూ సతమతమవుతున్నారని వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో 2026 తర్వాత
## డీలిమిటేషన్ తప్పదు: మాజీ ఎంపీ వినోద్ కుమార్

తెలంగాణలో 2026 తర్వాత నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) తప్పదని, శాసనసభ సీట్ల పెంపకం జరుగుతుందని మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సుప్రీంకోర్టు తీర్పు, డీలిమిటేషన్ ప్రక్రియ, మహిళా రిజర్వేషన్ చట్టంపై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం శాసనసభ సీట్లను పెంచాలని కోరుతూ ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించిన నేపథ్యంలో, తెలుగు రాష్ట్రాల్లో డీలిమిటేషన్ జరగదేమోననే అనుమానాలను వినోద్ కుమార్ నివృత్తి చేశారు. సుప్రీంకోర్టు తన తీర్పులో సెక్షన్ 26ను ఆర్టికల్ 170, సబ్‌క్లాజ్ 3కి లోబడి చూసిందని ఆయన వివరించారు. ఆర్టికల్ 170, సబ్‌క్లాజ్ 3 ప్రకారం 2026 తర్వాత జరిగే జనగణన (సెన్సస్) ఆధారంగానే డీలిమిటేషన్ జరగాలని రాజ్యాంగంలో ఉందని గుర్తు చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో సీట్ల పెంపుదల, తెలుగు రాష్ట్రాల్లో పెంపుదల లేకపోవడంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు జమ్మూకాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం కాబట్టి ఆర్టికల్ 170 వర్తించదని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన చట్టంలోని సెక్షన్ 26లో సబ్జెక్టు టూ అనే పదం చేర్చడం వల్లే ఈ సమస్య తలెత్తిందని వినోద్ కుమార్ అభిప్రాయపడ్డారు. దీనికి బదులుగా నాట్ విత్ స్టాండింగ్ అనే పదం ఉండి ఉంటే రాజ్యాంగ సవరణ అవసరం లేకుండానే సీట్ల పెంపుదల జరిగేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ప్రకారం, 2027 మార్చి 1న జనగణన ప్రారంభమై 2027 చివరి నాటికి పూర్తవుతుందని ఆయన తెలిపారు. కాబట్టి 2026 తర్వాత జరిగే జనగణన అనంతరం డీలిమిటేషన్ తప్పనిసరిగా జరుగుతుందని, తద్వారా సెక్షన్ 26 అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. 2028లో జరగబోయే రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు,



2029లో జరగబోయే పార్లమెంటు ఎన్నికలకు ముందే డీలిమిటేషన్ జరిగి, కేంద్ర ప్రభుత్వం సీట్ల పెంపకం చేయక తప్పదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 2026లో జరగబోయే సెన్సస్ తర్వాత మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని, సీట్ల పెంపుదలతో పాటు డీలిమిటేషన్ కూడా జరుగుతుందని వినోద్ కుమార్ స్పష్టం చేశారు.



## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు.. నలుగురు మావోయిస్టుల మృతి

చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనాస్థలి నుంచి భారీగా ఆయుధాలను భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి. బీజాపూర్ జిల్లాలోని నైరుతి ప్రాంతంలో మావోయిస్టుల ఉనికికి సంబంధించి సమాచారం అందగా భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. కాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు సమాచారం. ఈనెల 28 నుంచి ఆగస్టు 3 వరకు అమరవీరుల వారోత్సవాలకు మావోయిస్టులు పిలుపునిచ్చారు. ఈ వారోత్సవాలకు ముందే ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం గమనార్హం.

## పార్టీలకతీతంగా అర్హులందరికీ రేషన్‌కార్డులు : పొన్నం

చిగురుమామిడి: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. అనంతరం పొన్నం మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి మహిళా సంఘం నుంచి రూ.లక్ష రుణం ఇస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లో ప్లాస్టిక్ వాడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని



సూచించారు.

## తెలంగాణకు వరంగల్‌ను
## రెండో రాజధానిగా చేద్దాం.. అధికారులకు మంత్రి సురేఖ కీలక సూచనలు

వరంగల్ జిల్లాలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలని.. జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్‌లు, గురుకుల పాఠశాలలను సీఎం ఆదేశాల మేరకు వారంలో ఒకటి, రెండుసార్లు సందర్శించాలని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. వరంగల్ జిల్లా ప్రగతికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రివ్యూ సమావేశంలో మంత్రి కొండా సురేఖ కీలక సూచనలు చేశారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో రివ్యూ మీటింగ్ జరిగింది. వరంగల్ నగర అభివృద్ధి, వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై మంత్రులు సంయుక్తంగా సమీక్షించారు. ఈ సమావేశం ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరగగా, మంత్రి సీతక్క, ప్రభుత్వ అడ్వైజర్ వేం నరేందర్ రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మామునూరు



ఎయిర్ పోర్టు నిధులు కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. ఎయిర్ పోర్టుకి అవసరమైన పనుల మీద దృష్టి సారించాలని మంత్రి సురేఖ చెప్పారు. వెటర్నరీ ఆసుపత్రులను కలెక్టర్లు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా పరిశీలించాలన్నారు. వర్షాకాలంలో పశువులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్న సంకల్పంతో పని చేయాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగరాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డీపీఆర్, టెండర్, పనులు ప్రారంభించడానికి.. పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని పనిచేయాలని సూచించారు. వరంగల్ ప్రాంత చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలో సాకారం కానుందని అయితే ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. భూ సేకరణకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని రెండు రోజుల క్రితం రూ. 205 కోట్లను విడుదల చేసినట్టు చెప్పారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు సంబంధించి ప్రగతి జరుగుతుందన్నారు. వెటర్నరీ హాస్పిటల్, ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయితీ కార్యాలయ భవనం నిర్మించాలని చర్చించినట్టు చెప్పారు.

## గూగుల్ పే, ఫోన్‌పే యూజర్లకు బిగ్ షాక్..

### ఛార్జీలు కట్టాల్సిందే.. ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ:** ప్రస్తుతం జనాలు క్యాష్ వాడడం మానేశారు. ఇప్పుడు ఎక్కడ చూసిన యూపీఐ పేమెంట్స్ చేయడం కామన్‌గా మారింది. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచానికే ఇండియా ఆదర్శంగా నిలుస్తోంది. ఇప్పటివరకు యూపీఐ పేమెంట్స్‌పై ఎటువంటి ఛార్జీలు లేవు. కానీ ఇకపై అలా ఉండదంటూ ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

డిజిటల్ పేమెంట్స్‌లో భారత్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోంది. ప్రస్తుతం కూరగాయల నుంచి మొదలు షాపింగ్‌ల వరకు ఎక్కడ చూసిన యూపీఐ పేమెంట్స్ చేస్తున్నారు. క్యాష్ అనేదే జనాలు క్యారీ చేయడం లేదు. అందుకే చాలా ఏటీఎమ్స్‌ను బ్యాంకులు మూసివేస్తున్నాయి. అయితే ఇప్పటివరకు యూపీఐ పేమెంట్స్‌కు ఆర్బీఐ ఎటువంటి ఛార్జీలు వేయడం లేదు. ఇది మొత్తం ఫ్రీ. గతంలో యూపీఐ పేమెంట్స్‌కు ఛార్జీలు వేస్తారని ప్రచారం జరిగినా.. అటువంటిది ఏమి లేదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా యూపీఐ పేమెంట్స్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫ్రీ యూపీఐ పేమెంట్స్‌కు త్వరలో ఎండ్ కార్డ్ పడొచ్చని తెలిపారు. యూపీఐ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) నిరంతరం కొత్త రికార్డులను సృష్టిస్తున్న తరుణంలో ఆర్బీఐ ఈ కీలక నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

యూపీఐ చెల్లింపుల వ్యవస్థలో బ్యాంకులు, థర్డ్ పార్టీ సంస్థలకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని సంజయ్ మల్హోత్ర తెలిపారు. యూపీఐ చెల్లింపులకు సంబంధించిన ఖర్చులను కేంద్రమే భరిస్తుందన్నారు. పేమెంట్స్, నగదు అనేది ఆర్థికవ్యవస్థకు జీవనాడి లాంటిదని వ్యాఖ్యానించారు. యూపీఐ వ్యవస్థ స్థిరంగా ఉండాలంటే కస్టమర్లు కొన్ని ఛార్జీలను భరించాలని చెప్పారు. యూపీఐ సేవలు నిరంతరాయంగా అందించేందుకు ప్రత్యేకంగా ఓ వ్యవస్థను బ్యాంకులు, థర్డ్ పార్టీ సంస్థలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. అయితే ఆదాయం ఆశించకుండా ఏ సంస్థ కూడా ముందుకు సాగడం అసాధ్యమని.. కాబట్టి కస్టమర్లు కొన్ని ఛార్జీలు భరించాల్సి ఉంటుందని తెలిపారు. ఇప్పటికిప్పుడు ఈ విషయంలో ఎటువంటి మార్పు ఉండదని.. యూపీఐ సేవలను ఫ్రీగానే అందించాలనే యోచనలోనే కేంద్రం ఉందని స్పష్టం చేశారు. గత రెండేళ్లలో యూపీఐ లావాదేవీలు రెట్టింపయ్యాయని ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. గతంలో ప్రతిరోజు 30 కోట్ల లావాదేవీలు జరిగితే.. ఇప్పుడు 60 కోట్లకు పైగా జరుగుతున్నాయని తెలిపారు. ఎన్ని లావాదేవీలు జరిగినా బ్యాంకులు, ఫోన్ పే, గూగుల్ పే వంటి సంస్థలకు పెద్దగా ఆదాయం ఉండదు. ఈ నేపథ్యంలో ఛార్జీలను ప్రవేశపెట్టాలని గతంలోనే బ్యాంకులు, థర్డ్ పార్టీ సంస్థలు కేంద్రానికి రిక్వెస్ట్ చేసినా.. కేంద్రం అందుకు ఒప్పుకోలేదు. ఈ క్రమంలో ఆర్బీఐ గవర్నర్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## చరిత్ర సృష్టించిన భారత రైల్వే..

### దేశంలో మొట్ట మొదటి హైడ్రోజన్‌తో నడిచే ఇంజన్ ఇదే!




**న్యూఢిల్లీ:** మన భారత రైల్వే మరో చరిత్ర సృష్టించింది. రోజురోజుకు టెక్నాలజీలలో దూసుకుపోతోంది. ప్రయాణికుల ప్రయాణాన్ని మరింత మెరుగ్గా ఉండేందుకు సరికొత్త రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఇప్పుడు హైడ్రోజన్‌తో నడిచే ఇంజన్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. దీనిపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ట్వీట్ చేశారు..

భారత రైల్వే చరిత్ర సృష్టించింది. శుక్రవారం రైల్వేలు హైడ్రోజన్‌తో నడిచే రైలును విజయవంతంగా పరీక్షించాయి. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో ఈ ట్రయల్ నిర్వహించారు. ఆగస్టు చివరి నాటికి భారతదేశంలో మొట్టమొదటి హైడ్రోజన్‌తో నడిచే రైలును నడపడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇది జింద్-సోనిపట్ మధ్య దాదాపు 90 కి.మీ. దూరం నడుస్తుంది. ఈ హైడ్రోజన్ రైలును కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ధృవీకరించారు. టెస్ట్ రన్ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీనితో పాటు, దాదాపు 35 ఇలాంటి రైళ్లను నడపడానికి ప్రణాళిక ఉంది.

ఇది నాన్-ఏసీ రైలు అవుతుంది. దీనికి 2 హైడ్రోజన్ ఇంధన శక్తి ఇంజిన్లు ఉంటాయి. దీనితో పాటు దీనికి 8 ప్యాసింజర్ కార్లు అంటే కోచ్‌లు ఉంటాయి. ఈ రైలును ఉత్తర రైల్వే జింద్-సోనిపట్ ట్రాక్‌పై నడుపుతుంది. దీని వేగం గంటకు 110 కిలోమీటర్లు ఉంటుంది. 1200 హార్స్‌పవర్ ప్రోటోటైప్ హైడ్రోజన్ ఇంజిన్‌ను ఐసిఎఫ్ అభివృద్ధి చేస్తోంది. ఈ రైలు తక్కువ దూరాలను కవర్ చేయడానికి అభివృద్ధి చేసింది.

ఐసిఎఫ్ జనరల్ మేనేజర్ సుబ్బారావు డెక్కన్ హెరాల్డ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మొదటి పవర్ కారుగా పిలిచే దీనిని పరీక్షించామని చెప్పారు. రెండవ పవర్ కారును రాబోయే రెండు వారాల్లో పరీక్షిస్తారు. దీని తర్వాత, మొత్తం రైలును పరీక్షిస్తారు. ఇందులో 8 ప్యాసింజర్ రైళ్లు ఉంటాయి. ఆగస్టు 31 నాటికి మొదటి హైడ్రోజన్ ఆధారిత రైలును నడపాలని ప్లాన్ చేస్తున్నామని అన్నారు. తుది పరీక్షను ఉత్తర రైల్వే నిర్వహిస్తుంది.

## దిగి వస్తున్న బంగారం ధరలు..



**న్యూఢిల్లీ:** ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం, సురక్షితమైన పెట్టుబడికి డిమాండ్ బలహీనపడటం మధ్య బంగారం ధరలు వరుసగా గత మూడు రోజుల నుంచి తగ్గుతూనే ఉన్నాయి. నిన్నటికి ఈ రోజుకు పోల్చుకుంటే శనివారం 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ. 300లకుపైగా తగ్గుముఖం పట్టి ప్రస్తుతం తులం ధర 1లక్షా 470 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్లపై రూ.200 వరకు తగ్గి ప్రస్తుతం తులం ధర రూ.92,090 రూపాయల వద్ద కొనసాగుతోంది. అయితే నిన్నటితో పోల్చితే తాజాగా స్వల్పంగానే తగ్గిందనే చెప్పాలి.

బంగారం ధర ఇంకా ఒక లక్ష రూపాయలు పైనే ఉంది. ఆభరణాలు కొనుగోలు చేసే వారికి ఈ పరిణామం కాస్త ఇబ్బంది కరం అని చెప్పవచ్చు. ముఖ్యంగా బంగారు ఆభరణాలు కొనుగోలు చేయాలి అనుకునే వారికి ఈ ధరలు చుక్కలు చూపిస్తున్నాయని చెప్పవచ్చు. 22 క్యారెట్ల బంగారం ధర కూడా ఏకంగా 93 వేల సమీపం వరకు చేరడంతో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వారికి జేబు భారం మరింత పెంచింది. బంగారం ధరలు ఆల్ టైం రికార్డ్ స్థాయిని తాగడానికి ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్నటువంటి పరిస్థితులే కారణమని చెప్పవచ్చు.

ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10,0620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,240 వద్ద కొనసాగుతోంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10,0470 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,090 వద్ద కొనసాగుతోంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10,0470 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,090 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10,0470 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,090 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10,0470 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,090 వద్ద కొనసాగుతోంది. విజయవాడలో24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10,0470 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,090 వద్ద కొనసాగుతోంది.



# అర్ధ శతకంతో ఆదుకున్న రాహుల్..

మాంచెస్టర్: మాంచెస్టర్ టెస్టులో భారత జట్టు కోలుకుంటోంది. రెండో ఇన్నింగ్స్ ఆరంభంలోనే రెండు వికెట్లతో కష్టాల్లో పడిన జట్టును ఆపద్బాంధవుడు కేఎల్ రాహుల్ (51 నాటౌట్) ఆదుకున్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (59 నాటౌట్)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన రాహుల్ హాఫ్ సెంచరీతో చెలరేగాడు. డాసన్ ఓవర్లో సింగిల్ తీసిన అతడు అర్ధ శతకం సాధించాడు. ఇంగ్లండ్ బౌలర్లను నేర్పుగా ఎదుర్కొంటూ.. సింగిల్స్, డబుల్స్‌తో జట్టు స్కోర్ వంద దాటించిందీ ద్వయం. ప్రస్తుతం భారత్ స్కోర్.. 118/2. ఇంకా 193 పరుగులు వెనకబడి ఉంది.

ఇంగ్లండ్ బ్యాటర్లు అలవోకగా పరుగులు సాధించిన పిచ్ మీద కేఎల్ రాహుల్(51 నాటౌట్), శుభ్‌మన్ గిల్(59 నాటౌట్) అద్భుతంగా పోరాడుతున్నారు. జట్టును గట్టున పడేసేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్‌కు సిద్ధమైన జట్టుకు ఓపెనర్లు శుభారంభం ఇస్తారనుకుంటే సీన్ రివర్సైంది.

సీనియర్ పేసర్ క్రిస్ వోక్స్ కొత్త బంతితో నిప్పులు చెరుగుతూ యశస్వీ జైస్వాల్(0)ను, తొలి ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీతో మెరిసిన సాయి సుదర్శన్(0)ను సున్నాకే ఔట్ చేసి పెద్ద షాకిచ్చాడు. ఆ తర్వాత రాహుల్, కెప్టెన్ గిల్ ఆచితూచి ఆడగా.. లంచ్ సమయానికి రెండు వికెట్ల నష్టానికి ఒకే ఒక రన్ చేసింది భారత్. లంచ్ తర్వాత గిల్, రాహుల్ రిస్క్ తీసుకోకుండా ఆడుతూ రన్స్ పిండుకున్నారు. వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలతో స్కోర్ బోర్డును ఉరికించారు. ఈ ఇద్దరూ సమయోచితంగా ఆడడంవతో టీ బ్రేక్ సమయానికి భారత్2 వికెట్లు కోల్పోయి 86 రన్స్ చేసింది.

## వెస్టిండీస్ బౌలర్ల ఊచకోత..

### ఫాస్టెస్ట్ సెంచరీతో విరుచుకుపడ్డ డేవిడ్




**వెస్టిండీస్:** ఆస్ట్రేలియా క్రికెటర్ టిమ్ డేవిడ్ పొట్టి ఫార్మాట్‌లో సంచలనం సృష్టించాడు. ఐపీఎల్‌లో విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించిన ఈ డాషింగ్ బ్యాటర్ టీ20ల్లో తొలి శతకంతో గర్జించాడు. శనివారం వెస్టిండీస్ బౌలర్లను ఊచకోత కోసిన ఈ చిచ్చరపిడుగు ఆసీస్ తరఫున వేగవంతమైన సెంచరీ బాదేశాడు. మూడో టీ20లో కరీబియన్లు నిర్దేశించిన భారీ ఛేదనలో డేవిడ్ కేవలం 37 బంతుల్లోనే ఈ మూడంకెల స్కోర్‌కు చేరుకోగా 23 బంతులు ఉండగానే విజేతగా నిలిచింది కంగారు జట్టు. వరుసగా మూడు విక్టరీలతో మరో రెండు మ్యాచులు ఉండగానే సిరీస్ కైవసం చేసుకుంది.

రెండుసార్లు పొట్టి వరల్డ్ కప్ ఛాంపియన్ వెస్టిండీస్‌కు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. సొంత గడ్డపై చతికిలపడుతున్న షాయ్ హోప్ బృందం వరుసగా మూడో టీ20లోనూ ఓటమి పాలైంది. రెండొందలకు పైగా స్కోర్ చేసినా కూడా ఆసీస్ కుర్రాడు టిమ్ డేవిడ్ మెరుపు సెంచరీతో మ్యాచ్‌ను లాగేసుకున్నాడు. మొదట బ్యాటింగ్ చేసిన విండీస్ 214 పరుగులు కొట్టింది. ఓపెనర్ బ్రాండన్ కింగ్(62) ఫిఫ్టీతో చెలరేగగా.. కెప్టెన్ హోప్ శతకం(102 నాటౌట్)తో మొదటి సెంచరీతో పోరాడగలిగే స్కోర్ అందించాడు.

అనంతరం భారీ ఛేదనలో రొమారియో షెఫర్డ్(2-39) ధాటికి ఆసీస్ ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా టిమ్ డేవిడ్(102 నాటౌట్) విధ్వంసం కొనసాగించాడు. బంతి దొరకడమే ఆలస్యం బౌండరీకి తరలించడమే పనిగా విరుచుకుపడ్డాడు. ఈ చిచ్చరపిడుగు 37 బంతుల్లోనే శతకం సాధించాడు. దాంతో, ఆసీసీ తరఫున ఈ ఫార్మాట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేశాడు. డేవిడ్ విధ్వంసంతో 2023లో స్కాట్లాండ్ పై 43 బంతుల్లో జోష్ ఇంగ్లిస్ నెలకొల్పిన వేగవంతమైన శతకం రికార్డు బద్ధలైంది. కొండంత లక్ష్యం కూడా మంచు ముక్కలా కరిగిపోయింది. ఈ ఫార్మాట్‌లో చిరస్మరణీయ సెంచరీతో జట్టుకు ఆరు వికెట్ల విజయాన్ని అందించాడు డేవిడ్. అతడికి మిచెల్ ఓవెన్(36 నాటౌట్) సహకరించగా.. ఐదు టీ20ల సిరీస్‌ను కంగారు జట్టు సొంతం చేసుకుంది.

## తొలగిన అడ్డంకులు.. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది జరగాల్సిన పురుషుల ఆసియా కప్ టోర్నీకి అన్ని అడ్డంకులు తొలగిపోయాయి. తటస్థ వేదికపై టోర్నీ నిర్వహణకు భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆమోదం తెలపడంతో మెగా ఈవెంట్‌కు లైన్ క్లియర్ అయింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ఆరంభం కానుందని ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ వెల్లడించాడు. ఈ విషయాన్ని శనివారం ప్రకటన ద్వారా ఆయన అధికారికంగా ధ్రువీకరించాడు. టీ20 వరల్డ్ కప్ నేపథ్యంలో ఈ ఎడిషన్‌ను పొట్టి ఫార్మాట్‌లోనే జరపనున్న విషయం తెలిసిందే.

'యూఏఈ వేదికగా ఈ ఏడాది పురుషుల ఆసియా కప్ నిర్వహించనున్నామనే విషయాన్ని మీకు తెలియజేయడానికి సంతోషిస్తున్నా. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి 28వ తేదీ వరకూ జరుగుతుంది. లీగ్ దశ మ్యాచ్‌లు, నాకౌట్ మ్యాచ్‌ల తేదీలతో పూర్తి షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటిస్తాం' అని నఖ్వీ వెల్లడించాడు.

షెడ్యూల్ ప్రకారం భారత్‌లో ఈసారి ఆసియా కప్ జరగాల్సింది. పాక్‌తో ఉద్రిక్తతల కారణంగా ఆతిథ్య హక్కులను వదులుకున్న బీసీసీఐ తటస్థ వేదికపై నిర్వహణకు తమకు అభ్యంతరం లేదని ఐసీసీకి, ఏసీసీకి తెలిపింది. దాంతో.. యూఏఈ గడ్డపై ఈ మెగా ఈవెంట్‌ను




జరిపేందుకు ఏసీసీ సన్నాహకాలు ప్రారంభించింది. ఇంకా నెల రోజుల సమయమే ఉండడంతో.. షెడ్యూల్ ఖరారు చేయడంలో నిమగ్నమైంది ఏసీసీ.

### పసికూనలు తొలిసారి..

ఆసియా వరల్డ్ కప్‌గా పేరొందిన ఈ టోర్నీలో ఎనిమిది జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి. ఆసియా క్రికెట్ మండలిలో సభ్య దేశాలైన భారత్, బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్గనిస్థాన్, పాకిస్థాన్‌లు నేరుగా ఈ టోర్నీకి అర్హత సాధించాయి. పసికూనలు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఒమన్, హాంకాంగ్ జట్లు తొలిసారి ఈ పోటీల బరిలో నిలిచాయి. గత ఎడిషన్‌లో లంకు షాకిచ్చి కప్‌ను ఎగరేసుకుపోయిన టీమిండియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా అడుగు పెట్టనుంది.

## డిజైన్, నిర్మాణం సరిగా లేవు.. చిన్నస్వామి స్టేడియం సురక్షితం కాదు

**బెంగళూరు:** భారత క్రీడా చరిత్రలో రెండో అతిపెద్ద ప్రమాదమైన చిన్నస్వామి తొక్కిసలాట లో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ విషాద సంఘటనకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుదే బాధ్యత అని ఇప్పటికే కర్నాటక ప్రభుత్వం తేల్చి చెప్పగా.. తాజాగా ప్రభుత్వ కమిటీ కూడా నివేదికలో పలు అంశాల్ని ప్రస్తావించింది. భారీ జనసమీకరణకు చిన్నస్వామి స్టేడియం ఏమాత్రం సురక్షితం కాదని శనివారం తమ రిపోర్టులో పేర్కొంది. అంతేకాదు మైదానం డిజైన్, నిర్మాణం సామర్థ్యానికి అనుగుణంగా లేదని జస్టిస్ మోహన్ మైఖేల్ డిసున్హా కమిషన్ తెలిపింది.

జూన్ 4న చిన్నస్వామి స్టేడియం దగ్గర జరిగిన తొక్కిసలాటపై సమగ్ర విచారణ చేపట్టిన జస్టిస్ మోహన్ మైఖేల్ కమిషన్.. ఘటనకు దారి తీసిన పరిస్థితులను వివరించింది. 'పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు వచ్చి మ్యాచ్‌లను వీక్షించేందుకు చిన్నస్వామి స్టేడియం డిజైన్, నిర్మాణం అనుగుణంగా లేవు. స్టేడియంలోకి అనుమతించే.. బయటకు వెళ్లడానికి ఏర్పాటు చేసిన గేట్లు రోడ్డు మీది ఫుట్‌పాత్‌కు సమీపంలో ఉన్నాయి. స్టేడియం బయట అభిమానులు గుమికూడకుండా చూసేందుకు సరిపోను స్థలం.. ఇతర ఏర్పాట్లు ఏమీ లేవు. దాంతో, అభిమానులు రోడ్డు పక్కగానే క్యా





లైన్‌లో వేచి ఉండి స్టేడియంలోపలికి వెళ్లాల్సిన పరిస్థితి. ఈక్రమంలో రహదారిపై వెళ్లేవాళ్లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

అందుకే.. స్టేడియంలో తక్షణమే అవసరమైన మార్పులు, మరమ్మతులు చేయాల్సి ఉంది. ఆ తర్వాతే పెద్ద సంఖ్యలో ఫ్యాన్స్‌ను అనుమతించాలి. సరైన భద్రతా ఏర్పాట్లు చేయకుండా తొక్కిసలాటకు కారణమైన ఆర్సీబీ వైస్ ప్రెసిడెంట్ రాజేశ్ మీనన్, ఈవెంట్ సంస్థకు చెందిన వెంటక్ వర్దన్, కర్నాటక క్రికెట్ సంఘం అధ్యక్షుడు రఘురాం భట్.. మాజీ సెక్రటరీ శంకర్, మాజీ కోశాధికారి జైరామ్‌లపై చర్యలు తీసుకోవాలి' అని కమిషన్ తన నివేదికలో వెల్లడించింది. త్వరలోనే మహరాజా టీ20 టోర్నమెంట్ చిన్నస్వామి వేదికగా జరుగనుంది. అయితే.. తొక్కసలాట ఘటనను దృష్టిలో ఉంచుకొని ఎవరనీ అనుమతించకూడదని నిర్ణయం తీసుకుంది కర్నాటక క్రికెట్ సంఘం.

పదిహేడేళ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్‌లో తొలిసారి ఆర్సీబీ ఛాంపియన్‌గా అవతరించింది. దాంతో, ఫ్రాంచైజీ విక్టరీ పరేడ్‌కు పిలుపునిచ్చింది. స్వరాష్ట్రంలో జూన్ 4న నిర్వహించ తలపెట్టిన విజయోత్సవ యాత్రలో అభిమానులు భారీగా పాల్గొనాలని ఎక్స్ వేదికగా పోస్ట్ కూడా పెట్టింది ఆర్సీబీ మేనేజ్‌మెంట్. ఇంకేముంది.. చిన్నస్వామి స్టేడియానికి అభిమానులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. 30 వేల మంది సామర్థ్యం మాత్రమే ఉన్న మైదానానికి సుమారు 3 లక్షల మంది వచ్చారు. అంతమందిని నియంత్రించేందుకు సరైన పోలీస్ బలగాలు కూడా అక్కడ లేవు. ఒక్కసారిగా స్టేడియం గేట్లు తెరవగానే.. అభిమానులు దూసుకొచ్చారు. ఒకరినొకరు తోసుకుంటూ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించే క్రమంలో తొక్కిసలాట జరిగింది. యావత్ భారతాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన ఈ ఘటనలో 11 మంది మరణించగా.. 50 మంది తీవ్రంగా గాయపడ్డారు.

# ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు



**టాకీస్:** గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి వస్తోన్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 . మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఈమూవీ షూటింగ్ దశలో ఉంది. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. జక్కన్న ఇంట్లో ఎంఎం కీరవాణి మూవీ ఆడియో ఆల్బమ్ కంపోజింగ్ మొదలుపెట్టాడట. ప్రస్తుతం రాజమౌళి ఫామ్‌హౌస్‌లో ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు కొనసాగుతున్నాయని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. అంతేకాదు మ్యూజిక్ ఆల్బమ్ మేకింగ్‌లో జక్కన్న కూడా భాగం కాబోతున్నాడని టాక్. మరోవైపు సుమారు 100 మంది స్టంట్‌మెన్లు భారీ యాక్షన్ సీక్వెన్స్ కోసం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో రిహార్సల్స్ సెషన్‌లో పాల్గొంటు-న్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ థ్రిల్లింగ్ సీక్వెన్స్‌ను టాంజానియాలో సాగే మేజర్ షెడ్యూల్‌లో షూట్ చేసేందుకు జక్కన్న టీ-ం రెడీగా ఉన్నట్టు- ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. మొత్తానికి జక్కన్న టీ-ం క్రేజీ అప్‌డేట్‌తో మహేశ్ బాబు ఫాలోవర్లు, అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. మహేశ్‌బాబు ఈ సినిమా కోసం ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ -టె-యిల్ లుక్‌లోకి మారిపోయి అందరిలో జోష్ నింపుతున్నాడు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్టు తెలుస్తోండగా.. జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# కింగ్‌డమ్ సెన్సార్ పూర్తి

**టాకీస్:** విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కింగ్‌డమ్'. మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తోంది. సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసాయి. వరుస పరాజయాల తర్వాత విజయ్ దేవరకొండ నుండి ఒక హిట్ సినిమా రాబోతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. ఈ నెల 31న వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో అడుగుపెడుతోంది కింగ్‌డమ్. ఈ నేపథ్యంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది కింగ్‌డమ్. రొటీన్ రెగ్యులర్ కథ కాకుండా ఒక డిఫ్రెంట్ కథతో వస్తున్న కింగ్‌డమ్ టీమ్ ను సినిమా వీక్షించిన సెన్సార్ సభ్యులు అభినందిచారు. ముఖ్యంగా హీరో విజయ్ దేవరకొండ నటన పట్ల సెన్సార్ సభ్యుల సూపర్బ్ రెస్పాన్స్ వచ్చిందట. అయితే సినిమాలో కాస్త వైలెన్స్ ఎక్కువగా ఉందని, అలాగే లిప్ లాక్స్ వంటివి ఉండడంతో సెన్సార్ టీమ్ నుండి యూఎ సర్టిఫికెట్ ను జారీ చేసారు. అలాగే కొన్ని డబుల్ మీనింగ్ డైలాగ్స్ ను మ్యూట్ చేశారట. మరోవైపు కింగ్‌డమ్ -ట్రైలర్ మరికొన్ని కొన్ని గంటల్లో రిలీజ్ కాబోతుంది. -ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను తిరుపతిలో గ్రాండ్ గా నిర్వహించబోతున్నారు.



## గర్ల్‌ఫ్రెండ్‌తో గడపాలన్నదే కోరిక: విజయ్ దేవరకొండ

కింగ్డమ్ విడుదల నేపథ్యంలో విజయ్ దేవరకొండ బిజీగా ఉన్నారు. తన గర్ల్‌ఫ్రెండ్ కోసం ఎక్కువ సమయం కేటాయించాలనుందన్నారు. మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్న విజయ్ తన ఆశలన్నీ 'కింగ్డమ్' పైనే పెట్టు-కున్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో వరుస ప్రచారాల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. మానవ సంబంధాలు ప్రపంచంలో అన్నిటికంటే ముఖ్యమైనవి. గత రెండేళ్లలోనే నాకు వీటి విలువ తెలిసొచ్చింది. గత రెండు, మూడేళ్లుగా నేను జీవించిన విధానం నాకే నచ్చలేదు. కుటుంబంతో కలిసి సమయాన్ని గడపలేదు. అమ్మానాన్న, స్నేహితులు, గర్ల్‌ఫ్రెండ్ ఎవరికీ సమయాన్ని కేటాయించలేదు. ఈ విషయాన్ని నాకు నేనే ఒకరోజు గ్రహించాను. అప్పటినుంచి నా పద్ధతి మార్చుకున్నాను. ఇప్పుడు నా వాళ్ల కోసం సమయాన్ని వెచ్చిస్తున్నాను. వాళ్లందరితో కలిసి విలువైన -టైమ్‌ను ఆస్వాదిస్తున్నాను' అని తెలిపారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్ అవుతుండగా విజయ్ చెప్పిన గర్ల్‌ఫ్రెండ్ ఎవరంటూ మరోసారి చర్చ మొదలైంది. ఇక స్టార్ హీరోయిన్ రష్మిక, విజయ్ రిలేషన్‌లో ఉన్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఇదే ఇంటర్వ్యూలో విజయ్ దేవరకొండ తన డ్రెస్సింగ్ స్టైల్ గురించి ప్రస్తావించారు. తనకు సౌకర్యంగా ఉండే దుస్తులు వేసుకుంటానని అన్నారు. ఎలాంటి డ్రెస్ వేసుకున్నా దాన్ని ఎంజాయ్ చేస్తానని చెప్పారు. ఇక 'కింగ్డమ్' జులై 31న ప్రేక్షకుల ముందుకురానుంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. సత్యదేవ్ కీలక పాత్ర పోషించారు. జులై 28న దీని ప్రీరిలీజ్ ఈవెంట్ జరగనుంది.

## బుల్లి గౌనులో అషురెడ్డి

# అరాచకం

**టాకీస్:** గ్లామరస్ ఫోటోషూట్స్ లో ఎప్పుడూ టాప్ ట్రెండింగ్ లో ఉండే వారిలో అషురెడ్డి ఒకరు. సోషల్ మీడియా వేదికగా తన స్టన్నింగ్ లుక్స్ తో తరచూ నెటిజన్లను ఆకట్టుకుంటూ వచ్చే ఈ బ్యూటీ, తాజాగా మయామీలో తీసుకున్న ఫోటోషూట్ తో మరోసారి వైరల్ అయింది. ఆఫ్ షోల్డర్ వైట్ ఫ్రాక్, గ్రాసీ గ్రీన్ బెల్ట్ తో అషా స్టైల్ కు అభిమానులు ఫిదా అవుతున్నారు. ఈ లేటెస్ట్ లుక్ లో అషా చాలా అందంగా కనిపిస్తోంది. స్పెషల్ గా చెప్పుకోవాల్సింది ఆమె లుక్స్ గురించి. క్యాజువల్ ఫోజులకే కాదు, క్లాసీ డ్రెస్సింగ్ కి కూడా న్యాయమిచ్చే స్టాన్స్ అషా సొంతం. నడుము వద్ద బెల్ట్ హైలైట్ గా నిలుస్తూ ఆమెకు అదిరిపోయే లుక్కు ఇచ్చింది. ఈ ఫొటోల్లో ఉన్న ఆటిట్యూడ్, కాన్ఫిడెన్స్ చూసిన వారు "అషా సో బ్యూటీఫుల్" అనే విధంగా కామెంట్స్ చేస్తున్నారు.




# పవన్ సార్ నన్ను నమ్మారు

### నటి శృతిహాసన్ ఆసక్తికర కామెంట్స్

**టాకీస్:** టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది శృతి హాసన్. అనతి కాలంలోనే భాషతో సంబంధం లేకుండా దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. ప్రజంట్ తెలుగు, తమిళ, హిందీ, ఇంగ్లీష్ ఇండస్ట్రీలలో తనదైనా మార్క్ క్రియేట్ చేసుకుంటుంది. అయితే ఇండస్ట్రీ ఏదైనప్పటికి నటీ-మణుల తొలి సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోతే, వారిపై తక్షణమే విమర్శలు మొదలవుతాయి. 'ఐరన్ లెగ్' అనే అనుచితమైన లేబుల్ వేసి, సినిమా ఫలితం వారిపై మోపడం సాధారణమైంది. కానీ హీరోల విషయంలో మాత్రం దాని గురించి అంతగా పట్టించుకోరు. నటీ-మణుల పట్ల ఈ వివక్షత శ్రుతి హాసన్ కూడా కెరీర్ ప్రారంభంలోనే ఎదుర్కొందట.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి, తన బిగినింగ్ జర్నీ గురించి మాట్లాడుతూ.. గత ఫలితాల్ని పక్కనపెట్టి, నాపై నమ్మకంతో 'గబ్బర్ సింగ్'లో అవకాశం ఇచ్చిన పవన్ కళ్యాణ్ గారికి, హరీష్ శంకర్ గారికి కృతజ్ఞతలు. నన్ను వారు నమ్మి మంచి అవకాశం ఇచ్చారు. అదృష్టవంతురాలు లేదా దురదృష్టవంతురాలు అని పిలవడం నాకు ఇష్టం ఉండదు. నేను నా పనిని ప్రేమిస్తున్నాను. నటన పట్ల నా అభిరుచి నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. బాక్సాఫీస్ వద్ద '3' మూవీ పెద్దగా ఆడకపోయినా, 'కొలవెరి డి' పాట మాత్రం ఘన విజయాన్ని సాధించింది. నేటి ఓటీటీ, పాన్ ఇండియా టెండ్‌లో ఆ సినిమా విడుదలై ఉంటే, అది పెద్ద హిట్ అయ్యేదని నమ్ముతున్నాను' అని అన్నారు. అలాగే శ్రుతి హాసన్ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న 'కూలీ' సినిమాలో ప్రీతి అనే పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే ఇందులో భాగంగా ఈ మూవీ గురించి కూడా మాట్లాడుతూ.. 'ఒక మ్యూజిక్ వీడియో పనిలో ఉన్నప్పుడు, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కథ చెప్పగా, వెంటనే స్క్రిప్ట్ నచ్చి ఒప్పుకున్నాను. ఈ సినిమాలో సీనియర్ నటుడు సత్యరాజ్ కుమార్తెగా నటిస్తున్నాను. ఇది నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన పాత్ర' అని చెప్పారు.



# ఖైదీ-2 తరువాత తలైవాతో మరో మూవీ

### లోకేశ్ కనగరాజ్ మరో ప్రాజెక్ట్‌కు సిద్ధం

**టాకీస్:** తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో అగ్ర నటులైన నాగార్జున, ఆమిర్ ఖాన్, సత్యరాజ్, ఉపేంద్ర, షౌబిన్ షబీర్, శృతి హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న లోకేష్ తన అప్‌కమింగ్ ప్రాజెక్టల గురించి స్పందించాడు.

కూలీ' చిత్రాన్ని చూసిన తర్వాత రజనీకాంత్ సార్ తనతో కలిసి మరో సినిమా చేయాలని కోరారని లోకేష్ కనగరాజ్ తెలిపారు. అయితే, ఈ కొత్త ప్రాజెక్ట్ 'కూలీ 2' కాదని లోకేష్ స్పష్టం చేశారు. 'కూలీ సినిమాకు సరైన ప్రారంభం మరియు ముగింపు ఉన్నాయి కాబట్టి, అది 'కూలీ 2' అయ్యే అవకాశం లేదు' అని ఆయన పేర్కొన్నారు. దీనిబట్టి, రజనీకాంత్, లోకేష్ కాంబినేషన్‌లో రాబోయే తదుపరి చిత్రం పూర్తిగా కొత్త కథాంశంతో ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఖైదీ 2 తర్వాత ఉంటుందని లోకేష్ వెల్లడించాడు.



# ముంబై థియేటర్ వద్ద అనూహ్య ఘటన

### నటుడు,నిర్మాత మాన్‌సింగ్‌పై నటి రుచి గుజ్జర్ చెప్పుతో దాడి

**టాకీస్:** ముంబైలోని ఓ థియేటర్ వద్ద నటి రుచి గుజ్జర్.. బాలీవుడ్ యాక్టర్, ప్రొడ్యూసర్ మాన్ సింగ్‌ను చెప్పుతో కొట్టడం ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. బాలీవుడ్ యాక్టర్, నిర్మాత, దర్శకుడు మాన్ సింగ్ తాజాగా తెరకెక్కించిన చిత్రం 'సో లాంగ్ వ్యాలీ'. ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా జూలై 25న ముంబైలోని సినీపోలిస్ థియేటర్ వద్ద మాన్ సింగ్ చిత్ర యూనిట్‌తో పాటు- హాజరయ్యారు. ఇదే సమయంలో అక్కడకు వచ్చిన హీరోయిన్ రుచి గుజ్జర్ ఆయనపై చెప్పుతో దాడి చేశారు. అంతటితో ఆగకుండా, 'తనకు మాన్ సింగ్ ఇవ్వాల్సిన డబ్బులు ఇప్పటికీ ఇవ్వలేదని' బహిరంగంగా ఆరోపించారు. రుచి గుజ్జర్ మాట్లాడుతూ.. మాన్ సింగ్ నాకు రూ.25 లక్షలు ఇవ్వాలి. చాలా రోజులుగా అడుగుతున్నా, నిర్లక్ష్యం చేస్తున్నారు. చివరికి ఇలా బహిరంగంగా ఎదుర్కొనాల్సి వచ్చింది అని చెప్పారు. చిత్ర నిర్మాతలు గాడిదలపై కూర్చుని ఉన్నట్లు- చిత్రీకరించిన కొన్ని ప్లకార్డులను ఆమె ప్రదర్శించి కాస్త హడావిడి చేసింది.



ప్రస్తుతం. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అయితే గతంలో మ్యూజిక్ ఆల్బమ్‌లకు సంబంధించి తనకు రావాల్సిన రెమ్యునరేషన్ కోసం ఆమె ఇలా హడావిడి చేసినట్లు- తెలుస్తోంది. మాన్ సింగ్ పై దాడి చేసే సమయంలో నిర్మాత కరణ్ ఆయనకు మద్దతుగా నిలిచారు. అక్కడే ఉన్న మూవీ టీం సభ్యులు రుచిని అడ్డగించి అక్కడి నుంచి తీసుకెళ్లారు. రుచి గుజ్జర్ ప్రముఖ మోడల్, యాక్ట్రెస్. మ్యూజిక్ వీడియోలు, వెబ్ కంటెంట్ ద్వారా బాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.